


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 08-03-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 156 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# స్థానిక ఎన్నికల నగారా

- ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- అమల్లోకి వచ్చిన ఎన్నికల నియమావళి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్
- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు
- టీడీపీ అడ్డుకున్న పదిశాతం రిజర్వేషన్లు
- పార్టీ ద్వారా ఇవ్వాలని నిర్ణయం
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో స్థానిక ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు సరైన ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల తొలివిడత షెడ్యూల్ ను కూడా విడుదల చేశారు. 660 జెడ్పీటీసీ, 9639 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. రెండో దశలో పంచాయతీ ఎన్నికలు, మూడో దశలో మున్సిపాలిటీలకు ఎన్నికలు ఉంటాయని ఆయన చెప్పారు. ఎన్నికల నియమావళి తక్షణమే అమలులోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ నెల 28న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహించి, 27న ఫలితాలను వెల్లడించనున్నట్లు తెలిపారు . ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ ఇదే ఈనెల 9 నుంచి 11 వరకూ నామినేషన్ల స్వీకరణ, మార్చి 12న నామినేషన్ల పరిశీలన, మార్చి 11న నామినేషన్ల ఉపసంహరణ, మార్చి 21న పోలింగ్ మార్చి 24 తరువాయి 2లో..

## ఏపీలో ప్రతి రోజూ మహిళా దినోత్సవమే

- పండుగలా అంతర్జాతీయ మహిళ దినోత్సవం
- దిశ చట్టం వలన మహిళకు ధైర్యం పెరిగింది
- దశల వారి మద్యపాన నిషేధంతో మహిళలకు మేలు
- రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ



విశాఖపట్నం: మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల మూలంగా రాష్ట్రంలో మహిళలకు ప్రతిరోజు మహిళా దినోత్సవం అయిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం సర్క్యూట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దశల వారీ మద్యపాన నిషేధం మూలంగా మహిళలకు ఎంతో మేలు జరిగిందన్నారు. మహిళలపై దాడులు తగ్గడమే కాకుండా ఎన్నో తరువాయి 2లో..

## కరోనా కట్టడికి కసరత్తు

- నో షేక్‌హ్యాండ్.. నమస్తే..
- ఆరోగ్య శాఖ కార్యదర్శి పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- విమాన, నౌకాశ్రయాల్లో స్క్రీనింగ్ టెస్ట్
- అధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం



న్యూఢిల్లీ : దేశంలో కరోనా వైరస్ అనుమానితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం ఆయన జన ఔషధీ కేంద్రాల యజమానులు, ప్రధానమంత్రి జన ఔషధి పరియోజన (పీఎంబీజేపీ) తరువాయి 2లో..

## అక్రమాలకు అడ్డుకట్టవేసేందుకే నిఘా యాప్



అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీతో పాటు ఇతర ప్రలోభాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఎన్నికల్లో అక్రమాలను సామాన్యులు సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు నిఘా యాప్ రూపకల్పన చేసింది. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం తాడేపల్లిలోని తన నివాసంలో నిఘా యాప్‌ను ఆవిష్కరించారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీని నివారించి, అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం, పోలీస్ వ్యవస్థ తీసుకుంటున్న చర్యలకు కుటుంబాలలో సుఖసంతోషాలు, ఆర్థిక పరిస్థితి మెరుగయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా మహిళల భద్రతకు చర్యలు ప్రారంభించిందనీ, దిశ చట్టం మూలంగా తరువాయి 2లో..



## మంత్రి అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసీపీలో చేరిక



భీమునిపట్నం : స్థానిక చిన్న బజార్ లో ఉన్న ఆంధ్ర చైతన్య పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆంధ్ర చైతన్య పార్టీ అధ్యక్షుడు కె. రామానాయుడు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడిగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి పార్టీ పదవికి నేను నా భార్య సునీత లు రాజీనామా చేస్తున్నామని మా తో పాటు పార్టీ సభ్యులు అందరం కలిసి వై ఎస్ ఆర్ పార్టీ లో స్థానిక మంత్రి అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా సీఎం జగన్ సమర్ధవంతమైన నాయకత్వంలో నడుస్తున్న ప్రభుత్వం అయన చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్సార్ రైతు భరోసా, 25 లక్షల పేదలకు ఇంటి స్థలాల పంపిణీ మరీ ముఖ్యంగా విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించడం ఇలాంటి నిర్ణయాలకు ఆకర్షితులై వైకాపాలో చేరబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.సునీత, కందుకూరి లావణ్య, మైలపల్లి ఆదిశేషు, వాసుపల్లి ఎల్లాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

నాతవరం : నేషనల్ మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు నాతవరం హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని హైస్కూల్ హెచ్ఎం కాశపు శివరాం ప్రసాద్ తెలిపారు. తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న చిటికెల వెంకట శిరీష, మెల్లిక కీర్తి స్వరూప, సంధి షర్మిళకు ప్రభుత్వం ఏడాదికి రూ.15వేలు అందజేస్తుందని చెప్పారు. వీరిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎన్నికల పనుల్లో అధికారులు నిమగ్నం

కోటవురట్ల : జెడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికలకు జిల్లా పరిషత్ యంత్రాంగం సన్నద్ధమైంది. రిజర్వేషన్ ఖరారు నేపథ్యంలో ఎన్నికలకు అవసరమైన పనుల్లో అధికారులు సిబ్బంది బిజిగా ఉన్నారు. మండల పరిషత్‌కార్యాలయాల్లో అధికారులు పోలింగ్ కేంద్రాల పరిశీలన, ఎన్నికల సిబ్బంది నియామకం, తదితర విషయాలపై అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే సమస్యాత్మక గ్రామాలపై అధికారులు దృష్టి కేంద్రీకరించారు. నోటిఫికేషన్ విడుదల తర్వాత నామినేషన్ల స్వీకరణకు సంబంధించి మండల పరిషత్ అధికారులు ఏర్పాట్లు చేస్తారు. కాగా జెడ్పీటిసి నామినేషన్లు జిల్లా పరిషత్ కార్యాలయంలో మాత్రమే స్వీకరిస్తారు. ఎంపిటిసి అభ్యర్థులు సంబంధిత నామినేషన్లు సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

## అక్రమాలకు అడ్డుకట్టవేసేందుకే నిఘా యాప్

అదనంగా నిఘా యాప్‌ను రూపొందించింది. సామాన్యులెవరైనా ఈ నిఘా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీని ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీకి పాల్పడుతున్న వారి వివరాలతో పాటు చట్ట వ్యతిరేకంగా తమ దృష్టికి వచ్చిన ఏ అంశంపైనా ఫిర్యాదు చేసే వెసులుబాటు ఉంది. యాప్ ద్వారా చేసే ఫిర్యాదులు నేరుగా సెంట్రల్ కంట్రోల్ రూంకు చేరుతాయి. అక్కడ నుంచి సంబంధిత అధికారులు దానిపై చర్యలు తీసుకుంటారు.

## స్థానిక ఎన్నికల నగారా

ఓట్ల లెక్కింపు. ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిచడం చట్ట విరుద్ధమని హైకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం నిర్ణయించిన 34 శాతానికి బదులుగా.. బీసీలకు 24 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలుకానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10 శాతం సీట్లు పార్టీ తరుపున ఇవ్వాలని సీఎం జగన్ నిర్ణయించారు. టీడీపీ కోర్టుకు వెళ్లి అడ్డుకున్న 10 శాతం పదవులను పార్టీ బీ ఫామ్‌ల ద్వారా అదనంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు మొత్తం 34 శాతం రిజర్వేషన్లు పొందనున్నారు.

రిజర్వేషన్లు 50% మించొద్దు

ఈ మేరకు పార్టీ నిర్ణయాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ పార్టీ నేతలతో కలిసి శనివారం వెల్లడించారు. సీఎం జగన్ నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు 19.08 శాతం, ఎస్టీలకు 6.77 శాతం, బీసీలకు 34 శాతం.. మొత్తం 59.85 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2019 డిసెంబర్ 28న ప్రభుత్వం జీవో 176ను జారీ చేసిన విషయం తెలిసిందే. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్లను సవాలు చేస్తూ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సూచనల మేరకు టీడీపీ నేత బిర్రు ప్రతాప్‌రెడ్డి, మరికొందరు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఆయా వ్యాజ్యాలపై విచారణ జరిపిన న్యాయస్థానం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్లను చట్ట విరుద్ధమని ప్రకటించింది. రిజర్వేషన్లు 50 శాతం దాటడానికి వీల్లేదని, అలా జరగడం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని స్పష్టం చేసింది. టీడీపీ నేతల కుట్ర కారణంగా బీసీలు తీవ్ర నిరాశ చెందారు. ఈ నేపథ్యంలోనే వెనుకబడిన బీసీలకు అన్యాయం జరగకుండా ఉండాలని సుదీర్ఘ ఆలోచన చేసిన సీఎం జగన్.. పార్టీ నుంచి అదనంగా 10శాతం సీట్లును బీసీలకు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో ముందే సంకల్పించిన విధంగా బీసీలకు మొత్తం 34శాతం రిజర్వేషన్లు అమలుకానున్నాయి.

## అక్రమాలకు అడ్డుకట్టవేసేందుకే నిఘా యాప్

మహిళలలో ఆత్మధైర్యం పెరిగిందన్నారు. అన్ని రంగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అవుతుందని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఇన్ని రకాలుగా మేలు జరుగుతున్నందున మహిళా దినోత్సవాన్ని పండగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు మహిళల సంక్షేమానికి, భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 18 దిశ పోలీస్ స్టేషన్లు 8వ తేదీ నుండి ప్రారంభమవుతాయని, ప్రతివారూ దిశ యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. దిశ చట్టం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. చట్టం త్వరగా అమలయ్యేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని ఆమె కోరారు. సామాజిక మాధ్యమంలో మహిళలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసినా మహిళలను వేధించినా వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం రాష్ట్రప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపిస్తోంది అన్నారు. మహిళలను ఆర్థికంగా మరింత అభివ ృద్ధి చేసేందుకు మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. 45 సం. నుండి 60 సం. వయసు ఎస్సీ, ఎస్టీ, బిసి మహిళలకు 4 ఏళ్లలో రూ 75 వేలు అందజేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినున్నదని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన మహిళా సంక్షేమ కార్యక్రమాల వల్ల త్వరలో గుణాత్మకమైన మార్పు కనిపిస్తుందన్నారు.

చిత్తూరులోని హర్షిత కేసు విషయంలో మహిళా కమిషన్ వేగంగా స్పందించి పోస్కో చట్టం క్రింద నిందితుడికి శిక్షపడేలా చేసిందన్నారు. రేపు జరిగే మహిళా దినోత్సవం నాడు నిర్వహించే మహిళా పవర్ వాక్ మహిళలు విద్యార్థులు స్వచ్ఛంద సేవా సంస్థలు, మానవ హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కమిషన్ సంచాలకులు సూయజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు సీతా మహాలక్ష్మి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## కరోనా కట్టడికి కసరత్తు

లబ్ధిదారులతో సంభాషించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. కరోనా వైరస్‌పై వస్తున్న పుకార్లను నమ్మొద్దని, డాక్టర్ల సలహాలు పాటించాలని ప్రజలను కోరారు. షేక్ హ్యాండ్ బదులు నమస్తే పెట్టాలని సూచించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం నమస్తే పెట్టడం అలవాటు చేసుకుంటోందని అన్నారు. ఈ భేటీలో ముందుగా దేశంలో కరోనా వైరస్ వ్యాప్తిపై ఆరోగ్య శాఖ కార్యదర్శి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఏ మేరకు ప్రభావం చూపుతుందనే దానిపై వివరించారు. అనంతరం అధికారులకు మోదీ పలు సూచనలు చేశారు. విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, సరిహద్దుల వద్ద స్క్రీనింగ్‌ను పటిష్టం చేయాలని ఆదేశించారు. ప్రమాదకర కరోనా కట్టడికి అన్ని మంత్రిత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

వైరస్ సోకకుండా ప్రజలకు సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రధాని ఆదేశించారు. కొద్దిరోజుల పాటు ఎక్కువ సంఖ్యలో జనం గుమ్మికూడకుండా ఉండేలా చూడాలని అధికారులకు చెప్పారు. కరోనాపై వస్తున్న వదంతులను నమ్మొద్దని ప్రజలను ప్రధాని కోరారు. అలాగే ఇరాన్‌లో చిక్కుకుపోయిన మత్స్యకారులను వెంటనే భారత్‌కు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 31 మందికి కరోనా వైరస్ పాజిటివ్‌గా రిపోర్టులు వచ్చాయి.

భాగోద్వేగానికి లోనైన మోదీ

లబ్ధిదారులతో మాట్లాడే క్రమంలో ప్రధాని మోదీ భాగోద్వేగానికి లోనయ్యారు. పక్షవాతానికి లోనై.. జన ఔషధి పథకం ద్వారా లబ్ధి పొందిన దీపా షా అనే ఓ మహిళ మాట్లాడిన మాటలు విని మోదీ ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. సరిగా మాట్లాడలేకపోయిన తాను.. తన రోగాన్ని సరిచేసుకునేందుకు ఎంతో ఖర్చయ్యే పరిస్థితి ఎదుర్కొన్నాననీ, ఐతే... జన ఔషధి కేంద్రాల ద్వారా తక్కువ రేటుకే మందులు కొనుక్కొని సమస్య నుంచీ బయటపడినట్లు మోదీకి వివరించారు.

2011లో నాకు పక్షవాతం వచ్చింది. దీంతో సరిగా మాట్లాడలేకపోయాను. వైద్యం ఖర్చులు భారీగా అయ్యేవి. అయితే జన ఔషధి పథకం ద్వారా నాకు పెద్ద ఉపశమనం లభించింది. జన ఔషధ కేంద్రాల ద్వారా తక్కువ రేటుకే మందులు కొనుక్కోగలుగుతున్నాను. రూ. 5000 విలువల చేసే మందులు.. రూ.1500 లకే లభిస్తున్నాయి. వైద్యం ఖర్చులు తగ్గడంతో కడుపు నిండా తినగలుగుతున్నాను. ఈ పథకంగా తెచ్చిన మోదీకి కృతజ్ఞతలు. నేను దేవున్ని ప్రత్యేక్షంగా చూడలేదు. మీలో నాకు దేవుడు కనిపిస్తున్నాడు అంటూ దీపా కనీళ్లు పెట్టుకున్నారు. ఇది చూసిన మోదీ భాగోద్వేగానికి లోనయ్యారు. కొన్ని క్షణాల పాటు తలను కిందకు దించి దుఃఖాన్ని దిగమింగుకొని ఆమె మాటలు శ్రద్ధగా విన్నారు.

## వేలం పాటలు ఖరారు

భీమునిపట్నం : భీమిలి జోన్ పరిధిలో మార్కెట్లు, రోడ్డు మార్జిన్ లో ఆసీలుకు సంబంధించి భీమిలి జోనల్ కమీషనర్ ఆధ్వర్యంలో వేలం పాటలు జరిగాయి. గత సంవత్సరం లో భీమిలి పెద్ద బజార్ లాల్ బహుదూర్ మార్కెట్, చిన్న బజార్ కలిగొట్ల సూర్య నారాయణ మార్కెట్ లు రూ. 3.55లక్షలకు వెళ్ళగా,ఈసారి రూ. 5.40 లక్షలకు మొకర నారాయణరావు కు ఖరారైన ట్లు తెలిపారు. అదేవిధంగా తగరపువలస రోడ్డు మార్జిన్లు రూ. 9లక్షలు కాగా, ఈసారి రూ.8.10 లక్షలకు బొండా నర్సింహమూర్తికి ఖరారైనట్లు జోనల్ కమీషనర్ సి.హెచ్.గోవిందరావు తెలిపారు.

## చోడవరం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

చోడవరం : స్థానిక మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా గూనూరు శంకర్‌రావు, , వైస్ ఛైర్మన్‌గా పచ్చిగోళ్ళ సత్యనారాయణ, సభ్యులచేత మార్కెట్ కమిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దొండా రాం బాబు,యేడువాక సత్యారావు, బొడ్డేడ సూర్యనారాయణ, నూతన కమిటీ సభ్యులు శైలి శ్రీరామమూర్తి, షేక్ సత్యనారాయణ, ఎం.సత్యవతి,బి. వరహాలమ్మ, సి.హెచ్.శంకర్‌రావు, కర్రి రాజేశ్వరి, లాలం మణికుమారి, శ్రీ లక్ష్మి, గల్లా సత్యారావు, ఎం.రామలక్ష్మి, ఏ.వరలక్ష్మి,పి.బంగారురాజు, యు.పద్మలత స్థానిక వై.సీ.పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా (కోవిడ్-19) వ్యాధి ముందస్తు నివారణ, అవగాహన కార్యక్రమం

శ్రీకాకుళం : కరోనా (కోవిడ్ - 19) వ్యాధి ముందస్తు నివారణ, అవగాహన కార్యక్రమంను ఆయుష్ శాఖ స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, సింగుపురం వారు రామలక్ష్మి జంక్షను వద్ద నిర్వహించారు. ఈ సంధర్బంగా డా.వి.సీతామహలక్ష్మి మాట్లాడుతూ ఈ వ్యాధిసోకిన తరువాత 14రోజులకు వ్యాధి లక్షణాలు బయట పడతాయని, కాని ఈ 14 రోజులుకూడా వ్యాధి సోకిన వ్యక్తినుండి వైరస్ ఇతరులకు సంక్రమిస్తుందని తెలిపారు. ముందస్తు నివారణ చర్యలతో దీనిని నివారించవచ్చునని, ఇతరులతో మాట్లాడినపుడు దూరం పాటించాలని, కరచాలనం చేయకూడదని, తరచూ చేతులను సబ్బుతో శుభ్రంచేసుకోవాలని, చేతులతో కళ్ళు,ముక్కు,నోటిని తాకరాదని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఈ వ్యాధిరాకుండా చూసుకోవచ్చునని ఆమె తెలిపారు. వదంతులను నమ్మవద్దని, వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలన్నారు.

## పరవాడలో ఘనంగా మహిళా దినోత్సవం




పరవాడ : మహిళా దినోత్సవం సందర్భంగా గొర్లి వాని పాలెం పంచాయతీ పరిధిలో జె ఎన్ యు ఆర్ ఎం కాలనీ గల కమ్యూనిటీ హాల్ లో మహిళదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పరవాడ సిఐ రఘువీర్ విష్ణు, ట్రైనీ డిఎస్పీ జెస్సీ ప్రశాంతి హాజరైన్నారు. అనంతరము అతిథిలు మాట్లాడుతూ మహిళల యొక్క సమస్యలు వాటి పరిష్కారాల గురించి మహిళా చట్టాల, దిశా చట్టం అవగాహన గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా మిత్ర కోఆర్డినేటర్ డీ జయలక్ష్మి, మహిళా మిత్రులు, సైబర్ మిత్రాలు ఆశా కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 50వవార్డు గిరిజన కాలనీలో వృద్ధాప్య, వితంతు పింఛన్ల కార్డుల పంపిణీ



గాజువాక : 50వ వార్డు గిరిజన కాలనీలో శనివారం వైయస్సార్ ఆర్‌సిపి జిల్లా నాయకులు దొడ్డి రమణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా ఆరోగ్యశ్రీ వితంతు పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు కార్డ్ లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ తూ నవరత్నాలలో భాగంగా ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు పూర్తిగా ఇచ్చిన హామీలు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి అమలు జరుపుతున్నారు. అలాగే విద్యా దీవెన పథకం కింద విద్యార్థులకు మొన్న అమ్మ ఒడి నేడు విద్యా దీవెన విద్య వసతి చదువుతున్న పిల్లలకు వరం నిలుస్తున్నాయి చదివే పేద విద్యార్థులకు బాాోసగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మంజుల, బొత్స వాసు సచివాలయ సిబ్బంది ప్రవీణ్, బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది అంతర్జాతీయ క్రీడాకారిణి అండిబోయిన లక్ష్మీకి ఘనంగా సన్మానం




గాజువాక : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా ప్రముఖ న్యాయవాది, అంతర్జాతీయ క్రీడాకారిణి , గోల్డ్ మెడలిస్ట్ అండిబోయిన లక్ష్మి ని ఘనంగా సన్మానించారు. శనివారం గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది అంతర్జాతీయ క్రీడాకారిణి అండిబోయిన లక్ష్మిని ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్ప గుచ్చానిచి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహిళలందరూ అభివ ృద్ధి సాధించాలని అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని,అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నారన్నారు. ఆందులో భాగంగా మహిళలకు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా అవకాశాలు, రిజర్వేషన్లు కల్పిస్తున్నారన్నారు. సన్మాన గ్రహీత ప్రముఖ న్యాయవాది అంతర్జాతీయ క్రీడాకారిణి అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూ ప్రారంభంలో మహిళా దినోత్సవం వేరువేరు తేదీల్లో ఆచరింప బడిందని, అనంతరం చికాగో లో 1908 మే 3 న్యూయార్క్లో ఫిబ్రవరి 28, 1909 మరియు ఫిబ్రవరి 27, 1910 రెండు అంతర్జాతీయ సామ్యవాద సమావేశానికి ముందుగా ఆగస్టు 1910లో అంతర్జాతీయ మహిళ సమావేశం కోపెన్హాగన్ లో జరిగిందిని అమెరికా సామ్యవాదులుచే ఉత్తేజితులై జర్మన్ సామ్యవాది లూయిస్ వార్షిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని ప్రతిపాదించగా 17 దేశాల నుంచి వచ్చిన 100 మంది మహిళలు మహిళలకు ఓటు హక్కుతో పాటు సమాన హక్కులు సాధించు కొనుటకు ఉద్యమించారన్నారు. ఈనాడు మహిళలందరము ఒకరోజు ఉమెన్స్ డే గా మార్చ్ 8 తేదీన ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. మహిళలందరూ అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందు తున్న ప్పటికీ మహిళలపై అరాచకాలు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. మహిళల కొరకు నిర్భయ, దిశ, లాంటి ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా ఉపయోగం అంతంత మాత్రంగానే ఉందని ఈ పోకడ పోవాలంటే విద్యార్థి దశ నుండే మహిళలను గౌరవించడం నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు స్టీల్ ప్లాంట్ ఎస్ఐ దేవుడమ్మ, డాక్టర్ ప్రియాంక, మారపూడి పరదేశి, అండి బోయిన అప్పారావు, పిట్టా రెడ్డి, బ్రహ్మయ్య, నక్క వెంకటరమణ, ఆలీ, రాజానా రామారావు, కల్పన, నిర్మలారెడ్డి, కోయ భారతి పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఐఏఎస్‌ల పోర్టు సందర్శన

**- శిక్షకులకు పోర్టు గూర్చి వివరణ - పోర్టు ఛైర్మన్ కె.రామమోహనరావు**



విశాఖ సిటీ : శిక్షణలో ఉన్న ఐఏఎస్‌ల బృందం తమ శిక్షణలో భాగంగా విశాఖపట్నం పోర్టు ట్రస్టును శనివారం సందర్శించింది. పోర్టు ఛైర్మన్ కె.రామమోహనరావు శిక్షణలో ఉన్న ఐఏఎస్‌లకు సాదర స్వాగతం పలికారు. పోర్టు పరిపాలనా కార్యాలయంలోని బోర్డ్ రూంలో ట్రైనీ ఐఏఎస్‌లతో ఛైర్మన్ సమావేశమయ్యారు. వారి విద్యకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు కోసం సివిల్ సర్వీసెస్‌ను ఎంపిక చేసుకోవడం వెనక ఉన్న ప్రేరణ, సివిల్ సర్వీసెస్‌కు ఏ విధంగా సన్నద్ధమయ్యారు అనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పోర్టులో ఉన్న మౌలిక వసతులు, ఎగుమతులు, దిగుమతులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. పోర్టులో ఆధునికీకరణ, యాంత్రీకరణ అంశాలను, 100 శాతం సోలార్ విద్యుత్తు వినియోగిస్తున్న తీరును వారికి తెలియజేశారు. పోర్టు అంతర్గత అవసరాలకోసం వినియోగిస్తున్న నీటిశుద్ధి ప్రక్రియను వివరించారు. పెట్టుబడి అవకాశాలు, ఎగుమతులు, దిగుమతుల మెరుగుదలకు సంబంధించి అందుబాటులో ఉన్న అంశాలను ఛైర్మన్ వారికి వివరించారు.

ఈ సందర్భంగా శిక్షణా ఐఏఎస్‌లు పోర్టుకు సంబంధించిన పలు విషయాలను ఛైర్మన్ రామమోహనరావును అడిగి తెలుసుకున్నారు.

గిరిజన బాలికలపై హత్యచారనికి పాల్పడిన

## దోషులను కఠినంగా శిక్షించాలి



అరకులోయః గత సోమవారం రాత్రి బొండం పంచాయతీ రంపుడువలస గ్రామానికి చెందిన అమాయక గిరిజన బాలికలపై రేగ గ్రామానికి చెందిన ఐదు మంది యువకులు హత్యచారనికి పాల్పడిన విషయం అందరికి తెలిసిందే. అయితే అమాయక గిరిజన బాలికలకు అరకు ఉత్సవ్‌కి తీసుకు వెళ్తామని మాయమాటలు చెప్పి రేగ యువకులు ఇంతటి దారుణానికి తెగించి మాన భంగానికి పాల్పడ్డారని అరకు జేఏసీ నాయకులు అన్నారు. అరకు ఉత్సవ్ వల్ల గిరిజన సంస్కృతి, సంప్రదాయనికి విఘాతమే కలుగుటాయె కాకుండా ఎన్నో అసాంఘిక కార్యకలాపాలకు, ఎన్నో ప్రమాదాలకు, ఇలాంటి ఉత్సవాలు దారి తీస్తుంది అన్నారు. ఈ అరకు ఉత్సవ్ వల్లే చివరకు గిరిజన బాలికలు ఇటువంటి సంఘటనకు బలైయ్యారని అరకు జేఏసీ నాయకులు అన్నారు. కనుక భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు ప్రభుత్వం ప్రజాప్రతినిధులు జరిపించాలన్న, ముందెనుక ప్రజల మనోభావాలతో గిరిజన సంఘాల సలహాతో నిర్ణయం తీసుకోవాలని తప్పుబట్టారు. కావున ఇటువంటి దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా పునరావృతం దిశ చట్టం ప్రకారం శిక్ష పడాలని అరకు జేఏసీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సభ్యులు అప్పన్న, నందో, కామేశ్వరరావు, రత్నాకర్, వికాశ్, సాంబ, రమేష్ బాబు, తిరుపతి, పెద్దన్న తదితరులు పాల్గోన్నారు.

## ప్రపంచ భవిష్యత్తు కంప్యూటర్‌తో ముడిపడిఉంది

ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: సాంకేతిక యుగంలో ప్రపంచ భవిష్యత్తు కంప్యూటర్‌తో ముడిపడి ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న స్వల్పకాలిక శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో పోటీ పడాలంటే అధ్యాపకులు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమన్నారు. అధ్యాపకుల పరిజ్ఞానాన్ని విద్యార్థులు పరీక్షించే కాలంలో ఉన్నామన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులను ముందుకు నడిపించే దిశగా అధ్యాపకులు సిద్ధం కావాలి. దీనికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ముందుగా అధ్యాపకులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. తద్వారా విద్యార్థులకు చక్కని మార్గదర్శకం అందిస్తూ బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం, సహాయ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు ప్రసంగించారు.

## ఎన్నికలకు బాబు అడ్డుతగులుతున్నారు

**దాడి వీరభద్రరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత**



విశాఖపట్టణం : బీసీ రిజర్వేషన్లపై 2018 సెప్టెంబర్‌లో చంద్రబాబు హైకోర్టులో అఫిడవిట్ వేయించారు, అదే ప్రమాదంగా మారింది. చంద్రబాబు సుప్రిం సూచన మేరకు హైకోర్టులో అఫిడవిట్ వేసిన విషయం మర్చిపోయూరా, ఏకంగా ప్రభుత్వం తరపున అఫిడవిట్ వేశారు. భవిష్యత్‌లో కూడా రిజర్వేషన్లు 50 శాతం మించి ఇవ్వమని చెప్పిన విషయం గుర్తులేదా, బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా చంద్రబాబు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు, చంద్రబాబు అఫిడవిట్ వల్ల బీసీలకు 34 శాతం నుంచి 24 శాతంకు పడిపోయాయి, 62 జెడ్పీటీసీ స్థానాలు కోల్పోయాం జగన్ బీసీ రిజర్వేషన్ల కోసం చేసిన ప్రయత్నాలను అడ్డుకోవడం కాదా? చంద్రబాబునాయుడు బీసీలెవరూ నాకు పనిచేయలేదు, వీళ్లంతా నన్ను ఓడించారు. కాబట్టి వీరికి రిజర్వేషన్లు దక్కకుండా చేయాలన్న కడుపుమంట ఇప్పుడు చల్లారిందా? ఇప్పుడు మళ్లీ సిగ్గులేకుండా వారి గురించి మాట్లాడుతున్నారు. హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా మేం మా పార్టీ తరపున బీసీలకు మేం పదిశాతం పెంచి 34శాతం సీట్లు బీసీలకు ఇస్తాం అని పార్టీ తరపున తెలియజేస్తున్నాం. ఏట్టి పరిస్థితుల్లో కూడా వారికి అన్యాయం చేయం, వారిని గెలిపించే భాధ్యత మాదే చంద్రబాబు ఒక్కమాట అయినా అన్నారా, బీసీలకు పార్టీ తరపున 34 శాతం ఇస్తానని చెప్పచ్చు కదా, ఎందుకు చెప్పలేదు. చంద్రబాబు నువ్వు ఇస్తే ఎంత,? ఇవ్వకపోతే ఎంత? సుప్రింలో చంద్రబాబు సెప్షల్‌లీవ్ పిటీషన్ వేశారు, రిజర్వేషన్ల పేరుతో ఎన్నికలు ఆగిపోవాలి, ఎన్నికలు జరగకూడదు. ఎన్నికలు జరిగితే స్థానిక సంస్థలకు సుమారుగా రూ.5000 వేల కోట్లు గ్రాంట్ల రూపంలో పెద్దమొత్తంలో డబ్బు వస్తుంది, కాబట్టి ఎన్నికలు ఆగిపోవాలి అని సుప్రింలో పిటీషన్ వేశారు. ఇప్పుడు ఎలాగైనా ఎన్నికలు జరగకూడదని ఢిల్లీ డ్రామాలు మొదలుపెట్టారు. దాదాపు 30 లక్షల మందికి ఇళ్ళపట్టాలు ఇచ్చి, రాబోయే నాలుగేళ్లలో ఇళు నిర్మించి ఇవ్వాలని జగన్ ఆశయం. మేం ఎన్నికలు జరపాలని ప్రయత్నిస్తుంటే ఆయన అడ్డుతగులుతున్నారు. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో చంద్రబాబు బీసీలకు మూడోవంతు సీట్లు ఇస్తామని చెప్పారు,

ఎన్ని ఇచ్చారు, వారికి ఏంచేశారు. ఒన్ థర్డ్ సీట్లు ఇచ్చారా బీసీలను మోసం చేసి రాజకీయం చేసింది చంద్రబాబు కాదా, వారిని అవమానించింది మీరు కాదా, వారికి నామినేటెడ్ పోస్ట్‌లు ఇచ్చారా అవసరమైతే చట్టాలు మార్చి వారికి రిజర్వేషన్లు కల్పించింది శ్రీ జగన్ గారు. క్యాబినెట్‌లో 60 శాతం మంత్రి పదవులు, నలుగురు డిప్యూటీ సీఎంలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారే. బీసీ కమీషన్‌కు చట్టబద్దత కల్పించింది శ్రీ జగన్ గారు, సచివాలయాల్లో నాలుగున్నర లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తే అందులో అణగారిన వర్గాలకే ప్రాధాన్యమిచ్చాం మేం మాటలు చెప్పలేదు,

## సామాజిక అంశాలను స్పృశించాలి

**రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్**



ఆంధ్రవిశ్వకళాపరిషత్‌: ఛాయాచిత్ర గ్రాహకులు సామాజిక అంశాలను స్పృశించాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో ఫోటోగ్రఫీ డిప్లమో కోర్సు పూర్తిచేసిన విద్యార్థుల ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో మెలగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ ఛాయాచిత్రం అనంత భావాలను తనలో ఇమిడ్చుకుంటుందన్నారు. ప్రజల జీవితాన్ని ప్రతిబింబించే దిశగా తమ వృత్తిని, ఆసక్తిని కొనసాగించాలని సూచించారు.

జర్నలిజం విభాగాధిపతి ఆచార్య పి.బాబి వర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు చేర్చుకున్న అంశాలకు ప్రత్యక్ష తార్కాణంగా ఈ ప్రదర్శన నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు డి.వి.ఆర్ మూర్తి, డాక్టర్ చల్లా రామక్రిష్ణ , ఎస్.వి.ఎస్ రవికుమార్ తదితరులు ప్రసంగించారు. విభాగం తరపున రిజిస్ట్రార్‌ను సత్కరించి జ్ఞాపికను బహూకరంచారు. అనంతరం చిత్ర ప్రదర్శను తిలకించి విద్యార్థులను రిజిస్ట్రార్ అభినందించారు.

## దిశ యాప్‌తో సంపూర్ణ రక్షణ సాధ్యపడుతోంది



ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ యాప్‌తో సంపూర్ణ రక్షణ లభిస్తోందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణ మోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా దుర్గాబాయి దేశముఖ్ విగ్రహానికి పూమాల వేసారు. అనంతరం మాట్లాడుతూ సత్వర స్పందన ఫలితంగా మహిళలకు రక్షణ లభిస్తోందన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేస్తోందన్నారు. వర్సిటీ మహిళా ఉద్యోగినులకు చట్టాలపై అవగాహన కల్పించడం ఎంతో మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళా న్యాయవాది జహాఆరా, కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉషలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక కర పత్రాన్ని ఆవిష్కరించారు.

హైకోర్టు ఉత్తర్వులను దృష్టిలో పెట్టుకొని

## ల్యాండ్ పూలింగ్‌ను ఆపాలి

విశాఖ సిటీః విశాఖ నగరం చుట్టు ప్రక్కల 10 మండలాల పరిధిలో 54 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ పేరుతో భూసేకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ.నెం.72ను విడుదల చేసింది. రైతుల నుండి తీవ్ర ప్రతిఘటన వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. అధికారులు కూడా చట్టాన్ని ఉల్లంఘించే పద్ధతిలో వ్యవహరించారు. గత్యంతరంలేని స్థితిలో వివిధ మండలాలకు చెందిన 11 మంది రైతులు, కూలీలు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తేది : 03-03-2020న పేదల భూములను బలవంతంగా తీసుకోకూడదని రిట్ ఫిటిషన్ నెంబర్ : డబ్ల్యుపి 5393/2020 ద్వారా ఉత్తర్వులు జారీచేసింది.

ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ జి.కె.మహేశ్వరి, న్యాయమూర్తులు జస్టీస్ ఎ.ఇ.శేషసాయి, జస్టీస్ సత్యన్నారాయణమూర్తిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పేదల భూములు తీసుకోకూడదని హైకోర్టు తెలియజేసింది. అయినప్పటికీ సబ్బవరం మండలం నంగినారపాడు, ఇతర ప్రాంతాల్లో జెసిబిలు పెట్టి భూములను చదును చేస్తున్నారు. రెవెన్యూ యంత్రాంగం పేదలను బెదిరించి బలవతంగా సంతకాలు చేయిస్తున్నారు. గ్రామ సభలు అయిన తరువాత కూడా ఇట్లాంటి కవ్వింపు చర్యలు అధికారులు చేయడం సరైనదికాదన్నారు.

ఇప్పటికైనా హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను పరిగణలోకి తీసుకొని బలవంతపు భూసేకరణ వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.

## సమత కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ‘పవర్ వాక్’




విశాఖ సిటీః జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని సమత కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ‘పవర్ వాక్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ మంచి సమాజం ఏర్పడుతుందని, మరియు ఇటీవల మహిళలపై జరుగుతున్నటువంటి హింస అరికట్టాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని తెలియజేశారు. మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టడానికి దిశ చట్టాన్ని తీసుకురావడం, దిశ పోలీస్ స్టేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేయడం శుభపరిణామమని సూచించారు. అనంతరం కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులచే “పవర్ వాక్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకళాశాల డైరెక్టర్ డాక్టర్. జి. శ్రీనివాసరావు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ జి. వెంకటేశ్వర రావు, డాక్టర్. బి .రాజేష్ కుమార్, బి.ఎస్.సి హెచ్.ఓ.డి అరుణ, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**అదుపు తప్పి ప్రహరి గోడను డీకొన్న టాటా ఎస్ వాహనం**



కంచరపాలెంః ఆర్ .అండ్. బి కూడలి వద్ద తృటిలో పెద్ద ప్రమాదమే తప్పింది. ప్రమాదానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి . జీవీఎంసీ చెత్త తరలించే టాటా ఎస్ వాహనం శనివారం ఉదయం ఆర్ .అండ్. బి కూడలి వద్ద నున్న పలు ఇళ్లు, షాప్‌ల వద్ద చెత్త సేకరించే క్రమంలో డ్రైవర్ టాటా ఎస్ వాహనాన్ని రహదారిపై నిలిపి చెత్త సేకరిస్తున్నాడు. రహదారి పల్లపు ప్రాంతం కావడంతో ఒక్క సారిగా టాటా ఎస్ వాహనం ముందుకు దూసుకుపోయి సమీపంలో ప్రహరి గోడను ఢీ కొంది. అయితే అసమయంలో అటుగా ఎవరు రాకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ప్రమాదంలో టాటా ఎస్ వాహనం ముందుభాగం పాక్షికంగా దెబ్బతిన్నది.

## బీసీలంతా టీడీపీతోనే



విశాఖ సిటీః ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది. ఎన్నికలు నిలపడానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి చాలా ప్రయత్నం చేశారు . కోర్ట్ జోక్యంతో ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది. ఎన్నికల్లో మద్యం, డబ్బు వినియోగించకూడదని సీఎం చెబుతున్నారు. దెయ్యాలు వేదాలు వలించినట్టు ఉంది. బిసిలు అంతా టిడిపి వైపు ఉన్నారు. 24శాతం 34శాతం బిసి రిజర్వేషన్ తీసుకుని వెళ్లిన ఘనత టిడిపిది. వివిధ కార్పొరేషన్ డబ్బులను అమ్మ ఓడి పథకానికి మళ్లించేశారు. ఈ స్థానిక సంస్థ ఎన్నికలో వైకాపా కి గట్టి బుద్ధి చెప్పాలి. 34 శాతం నుంచి 27 శాతం తగ్గించడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికలో16000 బిసిలకు నష్టం జరుగుతోంది. ఒక్క విశాఖ జిల్లాలో 652 ఎంపీటీసీ లు ఉంటే 173 సీట్లు మాత్రమే బీసీ లకు ఇచ్చే పరిస్థితి వచ్చింది. బీసీ లకు నష్టం జరుగుతు ఉంటే ఎన్నికల సంఘం ఎలా చూస్తూ ఉరుకుంటోంది. బిసి లను ముట్టుకుంటే మసైపోతావు, బి సి ల జోలికి వెళ్లవద్దు జగన్ మోహన్ రెడ్డి.... మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు ఈ తొమ్మిది నెలల కాలంలో ఒక్క పని జరగలేదు.. చెప్పిన పథకాలు అమలు చేయకుండా ,లబ్ధిదారులను కొత కొస్తున్నారు. మహిళా రుణ మాఫీ చేస్తానని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రైతు, మహిళ, వృద్దులు కన్నీరు కారిస్తే ఆ ప్రభుత్వం మట్టి కొట్టుకపోవడం ఖాయం.

## రీయూజబుల్ మాస్క్ తప్పక వినియోగించండి

**కరోనా వైరస్ నియంత్రించండి**



మద్దిలపాలెంః స్థానిక డా. లంకపల్లి బుల్లయ్య పి.జి. కళాశాల బయోటెక్నాలజీ విభాగం విద్యార్థినులు చి.స్వాతి చి.అనూషలు కరోనా వైరస్ బారిన పడకుండా ఉండేందుకు రీయూజబుల్ మాస్క్‌లు తయారు చేశారు. ఇవి ఒకసారి వాడిన తరువాత వేడినీటిలో డెట్టాల్ వేసి వాష్ చేసి ఆరబెట్టి మరల వాడుకోవచ్చు అని చెప్పారు. వీటి తయారీలో కాటన్ క్లాత్, నాన్ ఎబ్జార్మెంట్ కాటన్ ఉపయోగించడంవలన చెమట పట్టినా పీల్చుకోకుండా ఉంటుంది. హాని కల్గించే సూక్ష్మ క్రిముల వల్ల ఇన్ఫెక్షన్ సోకకుండా కాపాడుతుంది. ఆరోగ్యవంతంగా ఉన్న వారు ముందుజాగ్రత్తగా దీనిని వాడవచ్చునని, ఇప్పటికే ఇన్ఫెక్షన్ ఉన్న వారు దీనిని వాడినా తగిన గ్యారెంటీ ఏవి ఉండదని తెలిపారు. బయో టెక్నాలజీ విభాగం అధిపతి డా. షర్మిల బేగం మార్గదర్శకపు పర్యవేక్షణలో ఈ మాస్క్‌లు తయారు చేసారు.

## ఇక సాంప్రదాయ దుస్తుల్లో కనకదుర్గమ్మ దర్శనానికి అనుమతి

విజయవాడః స్థానిక కనకదుర్గమ్మ దేవస్థానం దర్శనాలతో పాటు అన్ని వ్యవహారాల్లో సమూల మార్పులు చేయాలని పాలక మండలి నిర్ణయించింది. టీటీడీ తరహాలో దుర్గమ్మకు కొత్తగా బ్రేక్ దర్శనాన్ని ఏర్పాటు చేయనుంది. దీంతో పాటు డోనర్స్ సెల్ ఏర్పాటు, సంప్రదాయ దుస్తుల్లోనే దుర్గమ్మ దర్శనానికి అనుమతి ఇవ్వాలని పాలకమండలి నిర్ణయించింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏర్పాటు చేసిన బెజవాడ కనకదుర్గమ్మ దేవస్థానం నూతన పాలకమండలి ఛైర్మన్ పైలా సోమినాయుడు అధ్యక్షతన శనివారం విజయవాడలో సమావేశమైంది. ఇందులో మొత్తం పది అంశాలపై చర్చించారు. వీటి ప్రకారం ఇకపై తిరుమల తరహాలో దుర్గమ్మకూ బ్రేక్ దర్శనాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.



*జిల్లా కాంగ్రెస్ కమిటీ తాజా మాజీ అధ్యక్షుడు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షుడు డోల జగన్, పోలాకి మండలం డోలలోని తన స్వగ్రామంలో మంత్రి ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా వేసి మంత్రి కృష్ణ దాస్, డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యలు పార్టీలోకి ఆహ్వానించారు.*



**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**35 వార్డు కస్తూరినగర్ వార్డు సచివాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ముఖ్యఅతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ,వార్డు ప్రెసిడెంట్ , కటూమురి సతీష్,మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు కె.చిన్నా, సరోజనీ ,కృష్ణ ,కె.ఈశ్వరరావు,సుజాత ,రాఘవులు,కృపారావు ,అనిల్, శ్రీనువాస్, సురేష్ ,మరియు సచీవాలయం సిబ్బందీ, వాలంటీర్లు తదీతరులు పాల్గోన్నారు.**

# విజయభాను సంపాదకీయం

## జీవనాడి వ్యవసాయరంగం

కొద్దిమంది దగ్గర పోగుపడుతున్న సంపద ప్రజలందరికి ఆసరాగా, వారి అభివృద్ధికి తోడ్పడాలి. తద్వారా మాత్రమే సామాజిక సమూహాల్లో శాంతియుత సహజీనం సాధ్యమవుతుంది. మధ్య ఆదాయవర్గాలు, గ్రామీణ కులవృత్తుల అభ్యున్నతికి పెద్దపీట వేయాలి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో సానుకూలమైనవి. ముఖ్యంగా వ్యవసాయరంగ అభివృద్ధి కోసం సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి వ్యవసాయరంగాన్ని పరిపుష్టి చేసేందుకు చేస్తున్న కృషి గమనించదగినది. దేశ ఆర్థికవ్యవస్థ నేలబారుగా చూస్తుండగా, మరోవైపు కుబేరుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నదని సర్వేలు చెబుతున్నాయి. మొన్నటి ఆక్స్‌ఫామ్ మొదలు నేటి నైట్‌ఫ్రాంక్ అధ్యయనం దాకా వ్యక్తుల సంపద వృద్ధిపై చూపుతున్న గణాంకాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. నైట్‌ఫ్రాంక్ అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ (అపర కుబేరుల) సంఖ్య అత్యంత వేగంగా పెరుగుతున్నది. దేశంలోనూ వ్యక్తిగత సంపద ఎక్కువ కలిగినవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. నైట్‌ఫ్రాంక్ ప్రకారం ప్రస్తుతం దేశంలో 5,986 మంది కుబేరులున్నారు. ఈ శ్రీమంతుల సంఖ్య 2024 నాటికి 10,354కు చేరుకుంటుందని ఈ సంస్థ తెలిపింది. అంటే ధనికులు 73 శాతం వృద్ధి చెందుతున్నారు. 220 కోట్లకు పైగా నికర సంపద కలిగి ఉన్నవారినే ఈ కుబేరుల జాబితాలో చేరుస్తున్నారు. ధనవంతుల వృద్ధినే గాకుండా ప్రపంచంలో సంపద కలిగిన ప్రాంతాల గురించి కూడా నైట్‌ఫ్రాంక్ వివరించింది. ప్రపంచంలో అత్యంత సంపద కలిగిన నగరాల్లో ముంబాయి 44వ స్థానంలో నిలువగా, ఆ తర్వాత స్థానాల్లో ఢిల్లీ, బెంగళూరు ఉన్నాయి. రాబోయేకాలంలో ప్రపంచంలోనే అతిపెద్ద సంపద కలిగిన రెండవ కేంద్రంగా ఆసియా నిలుస్తుందని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. ఆసక్తికరమైన విషయమేమంటే, ఆసియాలో 73 శాతం వృద్ధిరేటుతో భారత్ మొదటిస్థానంలో నిలువటం. ఇన్నాళ్లుగా ఎంతో అభివృద్ధి చెందాయని చెప్పుకుంటున్న చైనా, వియత్నాం లాంటి దేశాలు కూడా భారత్ కన్నా వెనుకబడిపోయాయి. ఇదిలా ఉంటే ఆర్థిక నిపుణులు దేశ ఆర్థికస్థితి మందగమనంలో ఉన్నదని చెప్పటం గమనార్హం. నైట్‌ఫ్రాంక్ చెప్పిన దాన్నే గత నెలలో ఆక్స్‌ఫామ్ వివరించింది. 2017 తర్వాత ప్రభుత్వాలు అనుసరించిన ఆర్థికవిధానాల నేపథ్యంలో ప్రతి రెండురోజులకు ఒక కొత్త బిలియనీర్ పుట్టుకొచ్చాడు. ఒక శాతం ధనికుల చేతుల్లోకి 73 శాతం సొత్తు వెళ్లింది. కానీ 67 కోట్ల మంది పేదల సంపద మాత్రం ఒక శాతమే పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా కుబేరుల సంఖ్య పెరుగుతున్న తీరును చెబుతూనే, ఆక్స్‌ఫామ్ సంస్థ ఆర్థిక తారతమ్యాలపై ఆందోళన వ్యక్తం చేసింది. సంపద సృష్టికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో, అదే స్థాయిలో దాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవటం కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించింది. రోజురోజుకూ తరిగిపోతున్న కార్మికుల నిజ వేతనాలు, మహిళల వేతనాల విషయంలో వివక్షలను రూపుమాపాలని ఆ సంస్థ హితబోధ చేసింది. ఆర్థికాభివృద్ధి కోసమని చెప్పి కేంద్ర ప్రభుత్వం అనేక విధాన నిర్ణయాలు చేస్తున్నది. సులభ వ్యాపారం కోసం చట్టసవరణలు చేస్తున్నది. పెట్టుబడులకు దేశాన్ని స్వర్గధామంగా చేసి, తద్వారా ఉద్యోగ కల్పనకు, స్థూల జాతీయోత్పత్తిని పెంచేందుకు కృషిచేస్తానంటున్నది. కానీ దేశంలో సగటుమనిషి జీవన ప్రమాణాలు పెంచేందుకు విధానపరమైన నిర్ణయాలు తీసుకోవటంలో విఫలమవుతున్న తీరు కనిపిస్తున్నది. ముఖ్యంగా దేశ ఆర్థికవ్యవస్థకు జీవనాడిగా ఉన్న వ్యవసాయరంగాన్ని సంరక్షించుకోవటంలో ప్రభుత్వాల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ రంగంలో నెలకొన్న సంక్షోభాన్ని రూపుమాపి గ్రామీణ ఆర్థికవ్యవస్థకు జవసత్వాలు నింపాలి. పైస్థాయిలో జరిగే అభివృద్ధి సహజంగా కిందివర్గాలకు మేలు చేకూర్చుతుందన్న అవరోహణ (ట్రికిల్ డౌన్) సిద్ధాంతం వాస్తవరూపం దాల్చటం లేదన్నది చేదు నిజం. ఈ నేపథ్యంలోనే దేశ ఆర్థికాభివృద్ధి రేటు ఆశాజనకంగా ఉండటం లేదు. మరోవైపు విశాల గ్రామీణ భారతంలో మౌలికవసతుల లేమి, పేదరికం, నిరక్షరాస్యత నేటికీ వెక్కిరిస్తున్నాయి.

# ఇళ్ల స్థలాల పట్టాల కొరకు లాటరీ



లబ్ధిదారుల సమక్షంలో లాటరీ తీస్తున్న రెవిన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు

గొలుగొండ : శనివారం లింగంపేట, గుండపాల గ్రామాల్లో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇళ్ల స్థలాలకు సంబంధించి శనివారం వైసిపి నాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. లింగంపేటలో 32 మందికి, గుండుపాల గ్రామంలో 48మంది లబ్ధిదారులకు చెందిన ఇళ్ల స్థలాలకు లాటరీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రవీంద్ర అధికారులు పాత్రుడురాజులు, వైసిపి యూత్ మాజీ అధ్యక్షుడు పరవాడ కవిలేశ్వరరావు, పాఠశాల చైర్మన్ చేబ్రోలు మల్లేశ్వరరావు, నాయకులు జోగు రామకృష్ణ, పాణి శాంతారావు, లోవరాజు శివకుమార్, రమణ, గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు

### - జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం : జిల్లాలో జెడ్.పి.టి.సి, ఎం.పి.టి.సి ఎన్నికల సందర్భంగా నేటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జెడ్.పి.టి.సి, ఎం.పి.టి.సి ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల కావలసి ఉందన్నారు. జిల్లాలోని 38 జెడ్.పి.టి.సిలు, 668 ఎం.పి.టి.సి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నేటి నుంచి జిల్లాలో ఎన్నికల కోడ్ అమలుకానుందని చెప్పారు. ఈ నెల 9 నుండి 11 తేదీ సాయంత్రం 5.00 గం.ల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు.13వ తేదీన తిరస్కరించిన నామినేషన్లపై అప్పీలు చేసే అవకాశం ఉందని, 14న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. మార్చి 21 ఉదయం 7.00 నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు ఒకే విడతలో జిల్లాలోని అన్ని స్థానాలకు పోలింగ్ జరుగుతుందన్నారు. 24వ తేదీ ఉదయం 8.00 గం.ల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుందని, మండల కేంద్రాల్లో లెక్కింపు, స్ట్రాంగ్ రూంలు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 19,02,400 మంది ఓటర్లు ఉన్నారని, తుది జాబితా త్వరలో తయారుకానుందని స్పష్టం చేసారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 1,414 ప్రాంతాల్లో(లోకేషన్లు) 2,325 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. సున్నిత, అతిసున్నిత పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణకు 20 వేల మంది సిబ్బంది అవసరమని తెలిపారు. ఎన్నికలకు 5,688 బ్యాలెట్ బాక్సులు అవసరం కాగా, జిల్లాలో 1,000 బాక్సులు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన 4,688 బాక్సులు తెలంగాణ నుండి వస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ప్రతి పోలింగ్ బూత్ లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని, 14 నుండి 18వ తేదీ లోగా బాలెట్ పేపర్లు సిద్ధంగా ఉంటాయన్నారు. వివిధ విభాగాలను ఏర్పాటు చేసి నోడల్ అధికారుల నియమించడం జరిగిందని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల ప్రతిపాదనలు సమర్పించామని, ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీకాకుళం నగర పాలక సంస్థలో విలీన ప్రక్రియ వలన 10 ఎం.పి.టి.సి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని కలెక్టర్ స్పష్టం చేసారు.

# అడ్డం తిరిగిన డోలా జగన్ వ్యూహం

శ్రీకాకుళం: కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం సీనియర్ నాయకుడు కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ ప్రస్తుత పీసీసీ ప్రధాన కార్యదర్శి డోలా జగన్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం నుంచి రద్దు చేయడం పాక్షికంగా పార్టీ నుంచి బహిష్కరించడం శ్రీకాకుళమంతటా పెనుసంచలనమయింది. డోలా జగన్ వైఎస్ఆర్ సీపీ పార్టీలోకి కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శిగానే పదవిలో ఉంటూ వెళ్లాలనే వ్యూహాన్ని పీసీసీ అధ్యక్షుడు డా. శైలజానాథ్ శ్రీకాకుళం ఇన్‌చార్జ్ అయినటువంటి జి.ఎ. నారాయణ ద్వారా రహస్య సమాచారాన్ని ముందుగానే తెప్పించుకుని పార్టీలో చేరకముందే వైఎస్ఆర్ సీపీ పార్టీలోకి చేరకముందే అతనిని పార్టీ సభ్యత్వం నుంచి బహిష్కరించడం ఇటు వైఎస్ఆర్ సీపీ పార్టీలోనూ, అటు డోలా జగన్ వర్గంలోనూ మింగుడుపడడం లేదు. గట్టి క్రమశిక్షణా చర్యలు తీసుకున్నా జిల్లా ఇన్‌చార్జి నారాయణరావును కాంగ్రెస్‌లో అన్ని శ్రేణులూ అభినందించాయి. శనివారం శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో



కాంగ్రెస్ శ్రేణులు పీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్‌ను, శ్రీకాకుళం జిల్లా ఇన్‌ఛార్జి నారాయణరావును అభినందనలతో ముంచెత్తారు. ఇదే క్రమశిక్షణా చర్యలు రాష్ట్రమంతా అమలు చేయాలని సూచించారు.

# కవి సమయం

## 'అప్పులేనివాడే అపర కుబేరుడు

అప్పు అనేది ఈ రోజు అవసరంగా మారిపోయింది. ఎవరి అవసరాలకు తగ్గట్టుగా అంతా 'అప్పు' చేసి బతికేస్తున్నారు. కానీ అప్పుతో ముప్పు తప్పదు. అప్పు చేసి దానిని అనుకున్న సమయానికి తీర్చలేకపోతే అది మరింత భారమవుతుంది. వడ్డీ వ్యాపారుల అకృత్యాలు, ఆగడాలు ఈ మధ్యన బాగా వెలుగులోకి వచ్చాయి. అప్పు తప్పు కాదు. కానీ గొప్పలకు పోయి సంపాదించి తీర్చేయగలమన్న ధీమాతో అప్పు చేయకూడదు. వాయిదా పద్ధతులలో అవి కొనండి, ఇవి కొనండి అంటూ వ్యాపారసంస్థలు కూడా 'అప్పు'ను ప్రోత్సహిస్తున్నాయి. మన దేశానికీ చాలా అప్పు వుంది. ప్రతి భారత పౌరుడూ నేడు ఋణగ్రస్తుడే. 'అప్పు' చేసి సమయానికి గానీ మనం దానిని తీర్చలేకపోతే మనం మాటలు పడాల్సి వస్తుంది. దాంతో మనం నలుగురికీ చులకనయిపోతాం. అందువలన మనకు ఉన్న దాంతో అప్పు చేయకుండా బ్రతకడం మేలు. మనకున్న సంపాదనను దృష్టిలో వుంచుకుని ఖర్చులను నియంత్రించి కొంత పొదుపునూ అలవర్చుకోవాలి. అప్పుడు అప్పులు చేసే అవసరం రాదు. అప్పులేనివాడు అపర కుబేరుడంటూ ఒక శతకకవి ఇలా వ్రాశాడు.

'ఉప్పు లేని కూర హీనంబు రుచులకు
పప్పు లేని తిండి ఫలము లేదు
యప్పు లేనివాడె యధిక సంపన్నుండు
విశ్వదాభిరామ వినురవేమ'


... కవిత రచన
వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

| మాసం : ఫాల్గుణ : తిథి: చతుర్దశి రా.2.12; మఘ తె.3.36; సా.వ.4.14ల 5..45. | ఆదివారం 08-03-2020 |
|---|---|

**మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులలు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8)



ఆకాశంలో సగంగా ఉన్న మహిళలు సగర్వంగా తలెత్తి, ఆశాభావంతో తమ భవిష్యత్ మరింత దేదీప్యమవ్వాలని హృదయపూర్వకంగా జాతి, మత, కుల, ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను మరచి ఒకే వేదిక పైకి చేరే రోజు. మహిళలు వంటింటి కుందేళ్ళు గా మిగిలి పోకుండా దేశాధినేతలు, రాజ్యాంగ వేదికలకు న్యాయదిపతులుగా, కంపెనీల చైర్మన్ ముఖ్య కార్య నిర్వహణాధికారులుగా, రాజకీయ పార్టీ ల అధినేత్రిలుగా ఒకటేంటి ప్రపంచంలోని అన్ని రంగాలను ఏలుతున్న రు. నాణానికి రెండో వైపు ద ృశ్యం హ ృదయ విదారకంగా ఉంటుందన్న నగ్న సత్యం. స్త్రీలపై లైంగిక దాడుల, గ ృహ హింస, వరకట్న వేధింపులు, బ్రుణ హత్యలు, బాల్య వివాహాలు, పోషకాహార లోపం, వైద్య సౌకర్యాలు లేమి, కనీసం మరుగుదొడ్డి లేకపోవడం, స్త్రీల ప్రాథమిక హక్కులపై దాడి, నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుంది. ఈ మహిళా దినోత్సవాలు మహిళల సమస్యలపై పోరాటాలకు స్ఫూర్తినిస్తాయి. మహిళా దినోత్సవాల చరిత్రను పరిశీలిస్తే.....

1975లో యు ఎన్ ఓ స్త్రీల సమస్యలు చర్చించడానికి ఇక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఏ దేశానికి, ఏ జాతికి చెందిన స్త్రీ అయినా సమానంగానే అణచివేతకు గురవుతున్న స్త్రీ ల సమస్యలపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరగాలని ఆ సమావేశం పేర్కొంది. 1975 లోనే మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించింది.

మార్చి 8, 1910 న డెన్మార్క్ రాజధాని కోపన్ హాగాన్ లో ఒక అంతర్జాతీయ మహిళా సభ జరిగింది. జర్మన్ కమ్యూనిస్ట్ నాయకురాలు క్లారా జట్కిన్ ప్రతి సంవత్సరం మార్చి 8 న్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని చేసిన సూచనలు అంగీకరించబడింది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం మార్చి 8 వ తేదీని మహిళా దినోత్సవం జరుపబడుతుందని మరో కథనం పది గంటల పని దినం కోసం, పురుషులతో సమాన వేతనం కోసం 1945 లో పశ్చిమ పెన్సిలైనియా లోని బట్టల మిల్లులో సమ్మె ప్రారంభమైంది. ఈ సమ్మెలో 5000 మంది స్త్రీ పురుషులు పాల్గొన్నారు. అయిన మహిళా కార్మికులే ప్రధాన పాత్ర నిర్వహించారు. ఈ పోరాటం క్రమంగా వివిధ ప్రాంతాలకు వ్యాపించింది. చివరకు 1857 మార్చి 8 న ఈ సమ్మె విజయవంతం అయ్యింది. అందువల్లనే మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని కర్లా జర్కిన్ ప్రతిపాదించింది అని అంటారు. అణచివేత నుండి విముక్తి, స్వతంత్ర వ్యక్తిత్వం, మెరుగైన విద్యావకాశాలు. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8 న మహిళా దినోత్సవం జరుపుతున్నారు. అమ్మ.... ఓ గరిటె కాదు, ఓ పెనం కాదు, అంతకు మించి నడిచే ఒంటిల్లు కాదు, ఆమె ఈ సమాజానికి కనిపించని ఊతకర్ర...జీవగర్ర. అత్యధిక లింగ వివక్షత కలిగిన దేశాల్లో భారత 10 వ స్థానంలో ఉంది.

మన దేశ మహిళల్లో 40 శాతం మంది తీవ్ర గ ృహ హింసకు గురవుతున్నది వారే. అది భర్తల వల్ల కావచ్చు, అత్తమామల వల్ల కావచ్చు, పిల్లల వల్ల కావచ్చు, ఇతర కుటుంబ సభ్యుల వలన కావచ్చు. మహిళలకు కావాల్సింది కంటి తుడుపు పథకాలు, రెచ్చగేటే ప్రసంగాలు కాదు. మెరుగైన విద్యావకాశాలు చట్ట సభల్లో రిజర్వేషన్లు, ఆర్థిక చేయూత. చట్ట సభల్లో మూడవ వంతు స్థానాలు మహిళలకు కేటాయించాలన్నా ధ్యేయంతో 1996 దేవగౌడ ప్రభుత్వ హయాంలో లో మహిళా రిజర్వేషన్ బిల్లు ను అన్ని పార్టీ లు స్వాగతించాయి. అయితే బిల్లు మాత్రం ఆగిపోయింది. దేశంలో మహిళా ఓటర్లు దగ్గర దగ్గర గా 50 కోట్లకు చేరుతుంది. కానీ చట్ట సభల్లో వారి ప్రాతినిధ్యం తగినంతగా లేదు. సాధించాల్సిన ప్రగతి మన కళ్ల ముందు ఉంది. రాజకీయ సమానత్వం తోనే స్త్రీల వెనుకుబాటు తనం మాయం కాదు అయితే దానిని నిలబెట్టు కొగల సామాజిక ఆర్థిక, సిద్ధాంత పరమైన వేదిక ఏర్పాటే నిజమైన మహిల అభ్యుదయానికి ప్రాతిపదిక.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సీపట్నం : 132 కెవి నర్సీపట్నం సబ్ స్టేషన్ మరమ్మత్తులు చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 8న ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నర్సీపట్నం ఎపిఇపిడిసిఎల్ డిఇ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పెదబడ్డే పల్లి, గబ్బాడ, బలిఘట్టం, రోలుగుంట, ఏటిగైరంపేట, చింతపల్లి, గొలుగొండ, కేడిపేట, నాతవరం, గన్నవరం, చినగొలుగొండపేడ సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులందరూ తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వర్షంతో మినుము, పెసర పంటలకు నష్టం

నాతవరం : శనివారం కురిసిన వర్షంతో మినుము, పెసర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దిగుబడికి వచ్చిన పంటను రైతులు నూర్పిడి చేసేందుకు కల్లాల వద్ద ఉంచారు. ఈ సమయంలో కురిసిన వర్షం వల్ల తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. జీడి మామిడి తోటలకు నష్టం జరిగిందని వారు తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వద్ద ఉన్న బస్‌షెల్టర్ శనివారం మధ్యాహ్నం 12 గంటలకు గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. చామన చాయ కలిగి, సుమారు 5.5 పొడవు కలిగి, హాఫ్ హ్యాండ్ లైట్ బ్ల్యూ కలర్ షర్ట్, బ్ల్యూ కలర్ లుంగీ, పచ్చ, ఆరెంజ్ కలర్ గల టవల్, కుడి చేతికి ఒక తాడు, పక్కన ఒక కర్ర, ప్యారాగన్ బ్ల్యూ కలర్ చెప్పులు ఉండి, సదరు శవం పక్కన ఏవో గుర్తు తెలియని నాలుగు రకాల ఇంగ్లీష్ మాత్రలు, ఏరియా ఆసుపత్రి ఓపి చీటి ఉండి దాని పై ఎన్.రాజులనాయుడు, వయస్సు 60 అని ఉంది. ప్రస్తుతం ఆ వ్యక్తి మృతదేహం ఏరియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామని, ఎవరైనా బంధువులు గుర్తు పట్టినచో 9490760572 నెంబరుకు సమాచారం ఇవ్వాలని నర్సీపట్నం టౌన్ సిఐ బిసిహెచ్.స్వామినాయుడు పేర్కొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరోనా వైరస్ హెూమియో మందు పంపిణీ

చోడవరం : చోడవరం వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరోనా వైరస్ సోకకుండా ఉండేందుకు 120 మందికి హెూమియో మందును శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శకుంతలరావు, కె.వి.ఎం.నాయుడు, గూనూరు తమ్మునాయుడు, గణేష్, శ్రీను, విజయ్, సత్య నారాయణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల మధ్య పట్నాల భాను కుమార్తె పుట్టినరోజు వేడుకలు



అచ్యుతాపురం : మండలంలో చోడపల్లి గ్రామానికి చెందిన పట్నాల భాను ప్రసాద్, ఉమ దంపతుల రెండవ కుమార్తె సాత్విక పుట్టినరోజు వేడుకలు కొండకర్ల ఆవ సమీపంలో ఉన్న ఇచ్చా ఫౌండేషన్ లో శుక్రవారం నిర్వహించారు. మానసిక దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్స్, పండ్లు అందజేశారు. అనంతరం పిల్లల వైద్య ఖర్చుల కు రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాత్విక తాతయ్య పట్నాల నూకరాజు, చోడమాంబిక ఆలయ కమిటి చైర్మన్ కర్రి నాగేశ్వరరావు, చోడమాంబిక యూత్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



నర్సీపట్నం : ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి అందిస్తామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శనివారం ధర్మసాగరం గ్రామస్థులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సి పాలిటీ జోగినాధుని పాలెం గ్రామానికి చెందిన రుత్తల మంగ, పైల లోవ రామ సత్తిబాబుకు శని వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ సహాయ చెక్కు లను అందజేశారు. కేన్సర్, లివర్ వ్యాధులతో బాధపడు తున్న ఒకరికి రూ.25వేలు, మరొకరికి రూ.6వేల ఆర్థిక సహాయ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వర్రి శ్రీని వాసరావు, వైసీపీ నాయకులు గొలుసు నర్సింహ మూర్తి, మీసాల సత్తిబాబు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

## శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి మాలాధారణ భక్తులకు

# ఉచితంగా వస్త్రాలు, మాలలు పంపిణీ



భీమునిపట్నం : మాన్సస్ ఇంజనీరింగ్ కళాశాల ఫౌండర్, ప్రొఫెసర్ జి.ఎల్.ఎన్. రాజు ఆర్థిక సహాయంతో శ్రీ నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి భక్తులకు బట్టలు,మాలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమిలి డివిజన్ అధ్యక్షుడు, ఆలయ నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మ వారిని ప్రజలు నిత్యం కొలుస్తూ ఉంటారని కొత్త అమావాస్య వచ్చిందంటే చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి వేల సంఖ్య లో అమ్మవారి భక్తులు వస్తారని తెలిపారు. ఈ ఉత్సవాలు సందర్భంగా అమ్మవారి భక్తులు స్వచ్ఛందంగా వచ్చి మాలలు వేసుకుంటారని మాలాధారణ ప్రవేశపెట్టి మూడు సంవత్సరాలు అవు తున్నప్పటికి గతంలోలానే ఈ సంవత్సరం కూడా భక్తులకు బట్టలు, మాలలు ప్రధానం చేయడం శుభపరిణామమని దీనివలన పేద భక్తులు కూడా మాలలు వెయ్యాలనే సంకల్పం ఉన్నప్పటికి వేసే ఆర్థిక స్థోమత లేనివారికి ఇది చాలావరకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ సంవత్సరం మాలాధారణ బట్టలు విరాళంగా ఇచ్చిన ప్రొఫెసర్ జి.ఎల్.ఎన్. రాజుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి చౌదరి సత్య రాజు, మారుతి, శ్రీ నూకాలమ్మ దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కాసరపు నాగరాజు, ఉత్సవకమిటి సభ్యులు కొండ్రు రామ సూరప్పడు, కాసరపు ఎల్లాజి, చురకల రమణ, మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న, పోలిరాజు, సంకురుబుక్త జోగా రావు, దాసరి వెంకటేష్, గురునాధ్ మాలాధారణ భక్తులు పాల్గొన్నారు.

## పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక దాడులు, బెల్లపు ఊట ధ్వంసం





పెద్దాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనధికార మద్యం సమూలంగా నిర్మూలించు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక దాడులు నిర్వహించడమే కాకుండా కట్టమూరు గ్రామంలో ఇది వరకే పట్టుబడిన 8 మంది పాత ముద్దాయిలను 110 సిఆర్‌పిసి సెక్షన్ ప్రకారం పెద్దాపురం తహసిల్దార్ వారి ఎదుట శనివారం హాజరు పరచి బైండోవర్ కేసులు నమోదు చేసి ఇకపై మరల నేరంచేసిన యెడల తీవ్రమైన చర్యలు తీసుకొనబడుని హెచ్చరికలు జారీ చేయడమైనది. మరియు శనివారం రంగంపేట మండలంలో ఈలకొలను గ్రామంలో దాడులు నిర్వహించి సారాయి కాపు తయారీకు ఉప యోగించు పులిసిన బెల్లపు ఊటను కనుగొని ధ్వంసం చేయించి కేసు నమోదు చేయడమైనది. పెద్దాపురం ఎస్‌హెచ్‌ఓ ఎంఆర్‌కె. దాస్ ఆధ్వర్యంలో ఈ దాడులు మరియు కార్య క్రమములలో ఎక్సైజ్ ఎస్ఐలు, ఎం.సుభాని, జె.విజయ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయకేతనం ఎగరవేయాలి

విశాఖ సిటీ : విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా సమన్వయ కమిటీ మీటింగ్ రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయ కేతనం ఎగరవేయాలని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ ప్రోగ్రాం లో మాజీ మంత్రి అయ్యన్న, విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు వాసుపల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్యేలు వెలగపూడి, గణబాబు, ఎమ్మెల్సీలు చలపతి రావు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా, పంచకర్ల, గిడ్డి ఈశ్వరి, గండి బాబ్జి, రామా నాయుడు, రాజమండ్రి నారాయణ, పట్టాభి, నజీర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





గ్రేటర్ విశాఖ 24వ వార్డులో జోన్-3, టిఎల్‌ఎఫ్ వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు బెహరా వెంకటరత్నం ఇంటింటికి తిరిగి ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు అధ్యక్షులు సన్యాసిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పెదబాబు, ప్రసాద్, శ్రీను, సత్యానందం, సాయమ్మ, ఆర్‌పి లు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏపిటిఎఫ్ మహిళా సదస్సు

కోటవురట్ల : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో అనకాపల్లిలో మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎం.కృష్ణప్రసాద్, జాన్ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ధకాలంగా మహిళలను సత్కరించి గౌరవిస్తామన్నారు. అనకాపల్లిలోని ఏపిటిఎఫ్ భవనంలో ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మండలంలోని మహిళా ఉపాధ్యాయుడు, ఉపాధ్యా యులు హాజరు కావాలని కోరారు.

## భీమిలికి ఖరారైన ఎమ్పీటీసి రిజర్వేషన్లు

భీమునిపట్నం : స్థానిక సంస్థల ఎన్నికలకు భీమిలి మండలంలో ఎమ్పీటీసి రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అమనాం- అన్ రిజర్వ్ డ్, అన్నవరం-బి.సి (మహిళ) ,చిప్పాడ- అన్ రిజర్వ్ డ్ (మహిళ), దాకమర్రి- బి.సి,మజ్జిపేట- అన్ రిజర్వ్ డ్, మజ్జివలస - బి.సి, మూలకుద్దు, పెదనాగమయ్యపాలెం-బి.సి (మహిళ), సింగన బంద- అన్ రిజర్వ్‌డ్, టి.నగరపాలెం- అన్ రిజర్వ్‌డ్ (మహిళ), తాళ్ళవలస (బిసి), తాటితూరు అన్ రిజర్వ్డ (మహిళ)లు ఖరారయ్యాయి.



రామాలయానికి పరవాడ గ్రామంలో శ్రీ సీతా రాముల వారి కోవెల ప్రాంగణంలో భక్తులని దృష్టిలో పెట్టుకుని త్రాగు నీరు కొరకు వాటర్ డిస్పెంచెర్ ను పరవాడ గ్రామానికి చెందిన పైల ఎర్నినాయుడు (రిటైర్డు హైల్త్ కమ్యూనిటీ అఫీసుర్) ధనసహాయంతోశనివారము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పెద్దలు పైల పోతినాయుడు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పిఎమ్‌సి చైర్మన్ పైల హరీష్, చుక్క సన్యాసిరావు, సబ్బవరపు పైడింనాయుడు,గెడ్డం రమణ, పరవాడ జగధీశ్వరావు, పైల పైడింనాయుడు, బండారు వెంకటరమణ,పైల అక్కునాయుడు ,సిద్ధనాతి దేముడు,లాలం అప్పలనాయుడు,తేలు రమణజీ, చిరికి కృష్ణారావు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఇంటి పన్నులు తగ్గిస్తున్నామని చెప్పడం ఎన్నికల స్టంటా

## మరో సారి ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ నాయకులు



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

నర్సీపట్నం : మున్సిపల్ ఎన్నికల ముందు ప్రజలను మరోసారి మోసం చేయడానికి వైసిపి నాయకులు ప్రయత్నం మొదలుపెట్టారని తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి గవిరెడ్డి రమణ ఆరోపించారు. శనివారం అయ్యన్న స్వగృహంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. మన రాష్ట్రంలో 110 మున్సిపాలిటీలు ఉన్నాయని, ఒకటే చట్టం ఉంటుందన్నారు. ఆ చట్ట ప్రకారమే అన్ని మున్సిపాలిటీలో పన్నులు విధించారా అని అడిగారు. నేడు జిఒ ప్రకారం ఒక్క నర్సీపట్నం మున్సిపాలిటీకి వర్తిస్తుందా.? లేక 110 మున్సిపాలిటీలకు వర్తిస్తుందా అని ప్రశ్నించారు. అంతే కాకుండా ఈ జిఒ తర్వాత అర్ధ సంవత్సరం నుండి వర్తిస్తుందని అంటున్నారని, ఎందుకంటే ఈలోగా మున్సిపల్ ఎన్నికలు అయిపోతాయన్నారు. ఇది ఎన్నికల స్టంటేనని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ది ఉంటే తగ్గించిన పన్నులు ఈ మార్చి, ఏప్రిల్‌ల నుండే తగ్గించాలని, అలాగే మార్చి, ఏప్రిల్‌లో పన్నులు కట్టవద్దని ప్రజలకు పిలుపునివ్వాలని డిమాండ్ చేశారు. మంత్రిగా అయ్యన్నపాత్రుడు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కానీ ఎమ్మెల్యే తొమ్మిది నెలల కాలంలో ఏం చేశారో చెప్పాలన్నారు. లేనిది ఉన్నట్టు చూపించడంలో మీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి దిట్ట అని, అలాగే ప్రజలను మోసం చేయడంలో వైసిపి పార్టీ దిట్ట అని ఆరోపించారు. ఎన్టీఆర్ హౌసింగ్ గురించి మీరు అప్పులు చేసైనా డిడిలు కట్టండి అని అధికారంలోకి వచ్చిన తర్వాత నెల నెల కట్టాల్సిన రుణం ఏవైతే ఉన్నాయో కట్టనవరం లేదని ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల ప్రచారంలో నర్సీపట్నం వచ్చినప్పుడు చెప్పారన్నారు.

ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. అధికారంలో వచ్చిన తర్వాత అర్హులైన పేదవారికి పింఛన్లు తీసేశారన్నారు. రేషన్ కార్డులు తొలగించారన్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి టీడీపీ హయాంలో మంచి పేరుగాంచిందని, అయితే వైసిపి అధికారంలోకి వచ్చాక బూతు బంగ్లాలా తయారైందన్నారు. కనీసం అంబులెన్స్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉందన్నారు.

మున్సిపాలిటీలో ఆస్తి పన్నులు తగ్గించామని చెప్పి ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారన్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మున్సిపల్ సభ్యుల తీర్మానం చేసి ఇవ్వమంటే మీరు ఇవ్వడానికి ఎందుకు సంకోచించారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బంగార్రాజు, కృష్ణ, రావాడ నాయుడు, పైల గోవింద్, సుగుణ రాజేష్, లాలం మురళీ, ధనిమిరెడ్డి మధు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# క్యాడర్ ఏదైనా నిబద్ధతతో ఇష్టంగా పనిచేయాలి

## నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నీలవేణి దేవి



నర్సీపట్నం : మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను. ఏడుగురు సంతానం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అందరం చదువుకొని స్థిరపడ్డాం. ప్రస్తుతం ఏరియా ఆస్పత్రిలో సూపర్డెంట్ విధులు నిర్వహించడానికి నా భర్త డాక్టర్ సత్యనారాయణ ప్రోత్సాహం ఎంతైనా ఉందని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ యమ్. నీలవేణిదేవి విజయభాను ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. స్త్రీ శక్తి ఎదుగుతూనే ఉంటుందని, అనాది కాలం నుండి వారి కాళ్ళ మీద నిలబడుతూ వస్తున్నా, సమాజంలో భర్త, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. మహిళలు చదువుకి కూడా నోచుకోలేని సమయంలో సావిత్రిబాయి పూలే వంటి ఆదర్శ మూర్తులు సమాజానికి చేసిన సేవ మరువ లేమన్నారు. ఆర్థిక స్వాతంత్రం నేటికీ కేవలం 24 శాతం మంది మహిళల్లో మాత్రమే ఉందన్నారు. వారిలో ఉన్నత స్థానాల్లో కేవలం ఐదు శాతం మాత్రమే ఉన్నారన్నారు. ఈ శాతం ఇంకా పెరగాలని ఆశిస్తున్నాను అన్నారు. ప్రస్తు తం బాలికల విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం వైద్య సేవలు ప్రభుత్వ సహకారం ఎన్నటికీ మరువలేనిది అని అన్నారు. తన 20 ఏళ్ల వృత్తి జీవితంలో గ్రామీణ ప్రాంతంలో సేవలం దించేందుకు ఇష్టపడడం, దానికి తన భర్త సహకరించడం తృప్తినిచ్చింది అన్నారు.

# మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## లైఫ్‌లైన్ హాస్పిటల్ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ విజయశాంతి



నర్సీపట్నం : మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తే ఇంటిల్లిపాది ఆనందదాయకంగా ఉండగలరని నర్సీపట్నంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విజయశాంతి వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అందరకు శుభాకాంక్షలుతెలియజేస్తున్నా మన్నారు.రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వలన చాలా వ్యాధులు శరీరంలో పేరుకుపోయి మహిళలు పలు రుగ్మతలకు గురి అవుతుండడం బాధాకరమన్నారు. ఎక్కడైనా నా రెగ్యులర్ గా వైద్యపరీక్షలు చేసుకునే విషయమై మహిళలు అవగాహన కలిగి ఉండాలని తాము కోరుతున్నా మన్నారు. తమ పరిశీలనలో యవనస్తుల నుండి వృద్ధాప్యం వరకూ సుమారుగా అందరూ మహిళలు ఏదో ఒక గైనిక్ సమస్యతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది అన్నారు. గ్రామీణ ప్రాంతంలో మరింత ఎక్కువ మంది కనిపిస్తున్నారన్నారు. ఆర్డీవో కార్యాలయం ఎదురుగా లైఫ్ ఆస్పత్రిలో సేవలు అందుబాటులో ఉంచామన్నారు.

# శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



భీమునిపట్నం : స్థానిక క ృష్ణా కాలనీ లో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి 8 వ బ్రహ్మోత్సవాలు సందర్భంగా సుప్రభాత సేవ , ప్రభాత ఆరాధనలు,వాస్తు యోగీశ్వర మరియు లక్ష్మీ నారాయణ మండపావాహనం పతాక ప్రతిష్ట, గరుడ పంచశయ్యాది వాసం,గరుడ ప్రతిష్ట, అష్టదిక్పాలక ఆవాహన ధ్వజారోహణం సంతానం కోరు స్త్రీ పురుషులకు గరుడ ప్రసాదం అందజేశారు. తదితర కార్యక్రమాలు చేశారు. 5 రోజుల పాటు జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం 5 గంటలకు విశ్వక్సేన పూజ, యాగశాల ప్రారంభం, అగ్ని మధనం, వివిధ పూజలు జరిగాయి. సంతానం కోరు స్త్రీలకు పురుషులకు గరుడ ప్రసాదం అందజేశారు. సాయంత్రం స్వామి వారి కళ్యాణం కడు రమ్యంగా జరిగింది.

అనంతరం భక్తులు ప్రసాదం స్వీకరిం చారు. ఆలయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అర్చకులు పి.రామా నుజాచార్యస్వామి, జి.అప్పలా చార్యులు, ఇతర అర్చకుల తో కలిసి వైభ వంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గాడు అప్పల నాయుడు, గౌరవ అధ్యక్షుడు రేలంగి వెంకట అప్పల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి జి.సన్యాసి రావు, ఉపాధ్యక్షుడు కె.ముత్యాల రావు, కె.సన్నిబాబు, గాడు ఆనంద్, పి.ఎర్రయ్యరెడ్డి, ఎం.సత్యానంద్, కామేశ్వరశాస్త్రి (మధు) భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీ అల్లర్ల బాధితులకు సహాయ నిధి విశాఖ నుండి 1.02 లక్షలు



విశాఖపట్నం : ఢిల్లీలో జరిగిన అల్లర్లకు క్షతగాత్రులైన వారికి సహాయార్థం విరాళాలు సేకరణ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గ్రేటర్ విశాఖ పరిధిలో 1,02495/- రూ॥ వసూళ్ళు అయ్యాయి. వీటిని కేంద్ర కమిటీకి పంపించడం జరిగింది.దేశ రాజధాని ఢిల్లీలో సిఏఏ, ఎన్ఆర్‌సిలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం పై మతోన్మాద దాడుల్లో 42 మంది చనిపోగా 350 మంది గాయపడ్డారు. వేలాది కుటుంబాలు ఈ దాడుల్లో సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డారు. ఈ స్థితిలో వారికి జీవనాధారాన్ని పునరుద్దరించాల్సిన ఆవశ్యకత ఉంది. బాధితులకు అండగా నిలబడే మనోధైర్యం కల్పించాల్సిన ఆవశ్యకతతో సిపిఎం సంఘీభావ కమిటీని ఏర్పాటు చేసి దాని ద్వారా విరాళాలు సేకరిస్తుంది. ఇందులో భాగంగా నగరంలో 1,02495/- రూ॥ అన్ని ప్రాంతాల నుండి వసూళ్ళు అయ్యాయి. వీటిని పార్టీ కేంద్ర కమిటీకి శనివారం పంపించాము. ఈ సందర్భంగా అడిగిన వెంటనే సహృదయంతో విరాళాలు ఇచ్చిన వారం దరికీ పేరు పేరున ధన్యవాదాలు కార్యదర్శి బి.గంగారావు తెలియజేశారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్లాట్లు మంజూరు

## జిల్లా జాయింట్ కలెక్టర్ శివశంకర్



లాటరీ తీస్తున్న జెసి శివశంకర్

నర్సీపట్నం : అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలకు సంబంధించిన ప్లాట్లను మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ లోతేటి శివశంకర్ తెలిపారు. శనివారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఏపి టిడ్కో విశాఖపట్నం సంస్థ నిర్మించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో పేర్లను తీయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ప్రజల అందరి సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ టిఎల్‌పిఎస్ఎస్.కృష్ణవేణి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(పట్టణ) పథకం కింద టిడ్కో వారు నిర్మించిన గ్రూప్ హౌస్‌లో నిర్మించిన ప్లాట్లను 430 చదరపు అడుగులు(1152 మంది), 360 చదరపు అడుగులు(423 మంది), 300 చదరపు అడుగులు(340 మంది) మొత్తం 1915 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో 1316 మంది ముందుగా నగదును చెల్లించి ఉన్నారన్నారు. వీరందరికీ మొదటిగా ప్లాట్లను మంజూరు చేస్తూ లాటరీ పద్ధతిలో పేర్లను తీయడం జరుగుతుందన్నారు.

ప్రజలందరి సమక్షంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. అర్హులై ఉండి డబ్బులు చెల్లించిన దరఖాస్తుదారులు అందరికీ ఫ్లాట్‌లను అందజేయడం జరుగుతుందన్నారు.

ఇంకా 346 మందికి ఫ్లాట్లను ఎలాట్ చేయాల్సి ఉందని, 677 మంది నగదు చెల్లించాల్సి ఉండగా, వీరిలో 449 మంది అర్హులన్నారు.

ఈ కార్య క్రమంలో నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతి, తహశీల్దార్ ఎం.ఎ.శ్రీనివాస్, మున్సిపల్ శాఖ అధికారులు, ఏపి టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

# ఇగ్నోలో జరగనున్న మహిళా దినోత్సవ వేడుకలు

## - ముఖ్య అతిథిగా డా. గూడూరు సీతామహాలక్ష్మి
## - కెజిహెచ్‌లో ఇగ్నో అధ్యయన కేంద్రంలో పోటీల నిర్వహణ



విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) ప్రాం తీయ కేంద్రం ఆధ్వ ర్యంలో ఆదివారంనాడు అనగా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. ఇగ్నో ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు ఆధ్వర్యంలో ప్రాంతీయ కేంద్ర కార్యాలయ ఆవరణలో జరుగబోయే ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘ సేవకురాలు, వృత్తి రీత్యా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ మరియు చారిటబుల్ ట్రస్టు అధ్యక్షురాలు అయిన డా. గూడూరు సీతామహాలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళా విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఇగ్నో ఆధ్వర్యంలో కె.జి.హెచ్., ఇగ్నోఅధ్యయన కేంద్రంలో చదువుతున్న విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వం మరియు పాటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్ని ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు ఏ.ఎల్.పి. రావు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రధానా చార్యులు ఆచార్య ప్రభావతి, అధ్యాపక బృందం సంయుక్తంగా నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 8వ తేదీన ఆదివారంనాడు ప్రాంతీయ కేంద్ర కార్యాలయ ఆవరణలో జరుగబోయే కార్యక్రమంలో ముఖ్య అతిథి చేతులమీదుగా ధృవ పత్రాలతో పాటు బహుమతులు అందజేస్తారు.



# రవిజిస్ లిటిల్ ఛాంప్స్ లెర్నింగ్ షో





విశాఖపట్నం : రవిజిస్ లిటిల్ చాంప్స్ స్కూల్ నిర్వహించిన లెర్నింగ్ షో అనే కార్యక్రమంలో డిప్యూటీ డియుఓ ప్రేమ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలు చేసిన కార్యక్రమాన్ని తిలకించి అభినందించారు. మరియు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ఏ స్కూల్‌లో లేని విధంగా వుందని అభినందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రిటైర్డ్ డిప్యూటీ మేనేజర్ కె.పోతరాజు కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వై.ఎస్.రవికృష్ణ, ప్రిన్సిపాల్ వై.ఎస్.విజయలక్ష్మి, సిబ్బందితో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సమన్వయ సంఘ సలహా మండలి సమావేశం



పెద్దాపురం : ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవస్థాపక విశ్వ విద్యాలయం, ఏరువాక కేంద్రం, పెద్దాపురంలో జిల్లాస్థాయి సమన్వయ సంఘ సలహా మండలి సమావేశం డా.పి.వి.సత్య నారాయణ, పరిశోధన సహ సంచాలకుల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల మరియు వ్యవసాయశాఖ సూచనలను, సలహాలను పాటించి అధిక దిగుబడులను సాధించాలన్నారు. విస్తరణ సంచాలకుల ప్రతినిధిగా ఈ సమావేశానికి హాజరైన డా.శివనారాయణ, రైతు స్థాయిలో ఉండే సమస్యలను గుర్తించి క్షేత్ర పరిశీలనలు మరియు విస్తరణ సేవలు ఉండాలని సూచించారు. జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు కె.ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ...

ఈ సంవత్సరం వరి దిగుబడులు బాగా పెరిగాయని, అలాగే పురుగులు, తెగుళ్ళు ఉధృతి తక్కువగా ఉన్నాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం, పెద్దాపురం సమన్వయకర్త డా.సీతారామశర్మ గడిచిన సంవత్సరంలో చేపట్టిన క్షేత్ర పరిశీలనలు, చిరు సంచులు మరియు వివిధ విస్తరణ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా పథక సంచాలకులు (ఆత్మ), నాబార్డ్ డిడిఎం, వివిధ శాఖల జిల్లా ప్రతినిధులు, కె.వి.కె.ప్రతినిధులు, పరిశోధనా స్థానాల ప్రతినిధులు, సమన్వయ సంఘ సభ్యులు, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మహిళా నాయకులకు మెమోంటోలు, శాలువాలతో ఘన సన్మానం



విశాఖ సిటీ : విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా ఎన్టీఆర్ భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీడీపీ మహిళా నాయకులను మెమోంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, గిడ్డి ఈశ్వరి, కురిమిన లీలావతి, మాజీ మంత్రి అయ్యన్న, విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు వాసుపల్లి గణేష్ కుమార్ , ఎమ్మెల్యేలు వెలగపూడి, గణబాబు, ఎమ్మెల్సీలు చలపతి రావు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా, పంచకర్ల, గండి బాబ్జి, రామానాయుడు, రాజమండ్రి నారాయణ, పట్టాభి, నజీర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యాసంస్థలలో స్నాతకోత్సవం

విశాఖపట్నం: నగరంలోని ప్రముఖ నర్సింగ్ విద్యా సంస్థ సెయింట్‌లూక్స్‌నర్సింగ్ విద్యా సంస్థలలో గ్రాడ్యుయేషన్ డిగ్రీల ప్రదానోత్సావాన్ని (స్నాతకోత్సవం) ఘనంగా నిర్వహించారు. నగరంలోని జిల్లాపరిషత్ జంక్షన్‌లో గల ఆంకోసా హాల్‌లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి డా॥ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ డా॥పి.శ్యామ్ ప్రసాద్ ముఖ్యఅథిదిగా హాజరయ్యారు. ఈ ప్రదానోత్సవంలో సెయింట్‌లూక్స్, శ్రీమతి విజయాలూక్స్ నర్సింగ్ కాలేజీలలో బి.ఎస్.సి నర్సింగ్ కోర్సులను పూర్తి చేసిన 55 మందికి వైస్ ఛాన్సలర్ డా॥పి.శ్యామ్ ప్రసాద్ చేతులమీదుగా డిగ్రీలను అందజేశారు. 2019 -2020 సంవత్సరానికి గాను కాలేజీలో చేరిన వారికి స్వాగత కార్యక్రమాన్ని (కేపింగ్ సెర్మానీ) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ఆయన అభినందించారు. నర్సింగ్ విద్యా, వృత్తి సమాజంలో ఎంతో ఉన్నతమైనవని, సేవారంగలో దీనికి మించిన వృత్తి లేదని అభిప్రాయ పడ్డారు. ఎందరో దేశవిదేశాల్లో ఈ నర్సింగ్ వృత్తి పట్ల ఎంతో నిబద్ధతతో పని చేస్తు దేశాభివృద్ధికి దోహదపడతున్నారన్నారు. సెయింట్ లూక్స్ నర్సింగ్ కాలేజీలతో తనకి ఎంతో అనుబంధముందనీ, వేలాది మంది నర్సింగ్ పట్టభద్రులని తయారు చేయడం అభినందనీయమన్నారు.

## ఐజెయు జాతీయ ఉపాధ్యక్షునిగా సతీష్ బాబు



అమరావతి: ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీ య ఉపాధ్యక్షునిగా ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రానికి చెందిన సీని యర్ జర్నలిస్టు బోళ్ళ సతీష్ బాబు నియమితులయ్యారు. రెండు రోజుల పాటు మంగ ళగిరి హ్యాపీ రిసార్ట్స్‌లో జరిగి న ఐజెయు జాతీయ కార్యవర్గ సమావేశాలలో ఐజెయు జాతీయ ప్రధాన కార్యదర్శి సబీనా ఇంద్రజిత్ ఈ మేరకు ప్రకటించారు. 1991లో ఉదయం దినపత్రిక ద్వారా జర్నలిజంలోకి ప్రవేశించిన సతీష్ బాబు ఆ తరువాత ఆంధ్రప్రభ దినపత్రికలో 12 సంవత్సరాలు వివిధ హెూదాల్లో పని చేశారు. 2003 నుండి గోదావరి దినపత్రిక సంపాదకునిగా పని చేస్తున్నారు. 2001లో ఐజెయు నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా, 2003లో ఎపియుడబ్ల్యుజె తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షునిగా, 2019 నుండి ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ అనుబంధ సంఘం స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా సతీష్ బాబు పని చేశారు. ఐజెయు ఉపాధ్యక్షునిగా నియమితులైన సతీష్ బాబును ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. డిల్లీబాబు రెడ్డి, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఎస్. వీరభద్రరావు, ఎపిఎంఎఫ్ నాయకులు బి. గిరిబాబు, వై.రాజేశ్వరరావు, అప్పాజీ తదితరులు అభినందించారు.

## అత్యాచారానికి పాల్పడిన మృగాలను కఠినంగా శిక్షించాలి

### నక్కా రాజశేఖర్ డిమాండ్

కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా మండపేటలో ఎస్సీ విద్యార్థినిపై అత్యాచారయత్నానికి పాల్పడిన అగ్రవర్ణ కులానికి చెందిన మృగాలను కఠినంగా శిక్షించాలని ఏపీ ప్రభుత్వ మాల ఉద్యోగుల విభాగం అధ్యక్షులు నక్కా రాజశేఖర్ డిమాండ్ చేసారు.జిల్లా మాలమహానాడు అధ్యక్షుడుసాదే సతీష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా క్రూర మధ మృగాల అకృత్యాలను ఆపలేక పోతున్నామన్నారు.నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు,దిశ, నిర్భయ చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు.సంఘటన పైజిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించిన తీరు అభినందనీయమన్నారు. బాధిత యువతికి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి తగిన న్యాయం చేసి విద్యార్థినిని ఆర్థికంగా ఆదుకొని మనోధైర్యం కలిగించాలని కోరుతూ సీఎంకు ఈసందర్భంగా వినతి పత్రం పంపానన్నారు. ఈసమావేశంలో డి.దుర్గాప్రసాద్,బి.రాజేష్,డి.ధర్మ,పి.రామారావు,ఎన్.భాస్కర్,టివిఎస్ఎస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నౌకలో చైనా సిబ్బంది ఆరోగ్యంగా ఉన్నట్లు నిర్ధారణ



విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ కు పెట్ కోక్ లోడ్ తో ఫార్చ్యున్ హీరో అనే రవాణా నౌక చైనా నుంచి వచ్చింది. ఇందులో చైనా జాతీయులు 17 మంది, బర్మా జాతీయులు 5 మంది మొత్తం 22 మంది సిబ్బంది ఉన్నారు. వీరంతా చైనా నుంచి నౌక లో ప్రయాణించారు. ఫార్చ్యున్ హీరో నౌక బెర్త్ పైకి అనుమతించిన వెంటనే పోర్టు వైద్యాధికారి నౌకలో కి వెళ్లి సిబ్బంది 22 మందికి అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది అంతా ఆరోగ్యంగా ఉన్నట్లు నిర్ధారించారు. ఆరోగ్య అధికారి పరీక్షలు 1650గంటలకు పూర్తైన తరువాత పోర్టు అధికారులు కార్గో దించుకునేందుకు అనుమతి ఇచ్చారు.

విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ఆధ్వర్యంలో కోవి డ్ 19 కు సంబంధించి అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని పోర్టు యాజమాన్యం స్పష్టం చేసింది. కోవిడ్ 19 పై ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని వెల్లడించారు. దీనికి సంబంధించి పూర్తి అప్రమత్తంగా ఉన్నట్లు పోర్టు యాజమాన్యం స్పష్టం చేసింది. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సూచించిన అన్ని జాగ్రత చర్యలు చేపడుతున్నట్లు పోర్టు అధికారులు తెలిపారు. కరోనా కు సంబంధించి పోర్టు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని సిబ్బందికి 95 మాస్క్ లు ,గ్లౌజ్ లు,హ్యాండ్ శానిటైజర్స్, ఒకసారి ఉపయోగించే గ్లౌజ్స్, థార్మో ఫ్లాష్ హ్యాండ్ గన్ లతో పాటు అన్ని రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచామని పోర్టు అధికారులు తెలిపారు.

**పోర్టు తీసుకుంటున్న చర్యలు**

ఏదైనా షిప్ వచ్చిన వెంటనే పోర్టు ఆరోగ్య అధికారి షిప్ లోకి వెళ్లి సిబ్బంది అందరికీ పరీక్షలు నిర్వహిస్తారు. పైలట్ లు మూడు అరలు కలిగిన %చీ% 95 మాస్క్ లు ధరించి మాత్రమే షిప్ లోకి వెళ్ళాలి. షిప్ లకు సంబంధించిన కార్యకలాపాలతో సంబంధం ఉన్న పోర్టు సిబ్బంది అంతా కచ్చితంగా మాస్క్ లు, హ్యాండ్ గ్లౌస్ లు వినియోగించాలి. కోవిడ్ 19 కు సంబంధించి షిప్ లో ఉన్న సిబ్బంది అందరికీ పరీక్షలు నిర్వహిస్తారు. పోర్టు అధికారులు షిప్ ల పైకి వెళ్లి రావడాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించే ప్రయత్నం. షిప్ లోకి వెళ్ళే సిబ్బంది వైరస్ నివారణ చర్యలను కచ్చితంగా పాటించాలి. కోవిడ్ 19 కి సంబంధించి అన్ని అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పోర్టు యాజమాన్యం తెలిపింది. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## మహిళ అన్నిరంగాల్లో రాణిస్తేనే అభివృద్ధి- డా.ఎం.శ్రీనివాసరెడ్డి




గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలోగల వివిధ కళాశాలలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం “ఉమెన్స్ డే” పురస్కరించుకొని ఈ వేడుకలు నిర్వహించినట్లు క్యాంపస్ డైరెక్టర్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆదిత్య గ్రంధాలయ విభాగం మరియు అభినయ సాంస్కృతిక విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డా.ఎం.శ్రీని వాసరెడ్డి మాట్లాడుతూ మహిళలుఅన్ని రంగాలలో రాణించి నప్పుడే అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.నేలనుండి నింగివరకు సైన్స్ పరంగా ప్రగతి సాధించిన మనం స్త్రీని గౌరవించడంలో వెనుకబడి ఉన్నాం,ఆమె ప్రతిరంగంలో మనకంటే ముందు దూసుకు పోతున్న శారీరక పరమైన బలహీనతలతో ఆమెను అణగత్రొక్కాలనుకోవడం కుసంస్కారం అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలోవివిధ విభాగా లలోపనిచేస్తున్న మహిళలకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాటలపోటీలు, నృత్యాలు, వస్త్రాలంకరణ, స్పీచ్, తదితర పోటీలు నిర్వహించారు. సంస్థలో దశాబ్దకాలంగా పనిచేస్తున్న ప్రొ. టి.సుధారాణి, హెచ్,బి, ఎస్,విభాగం ప్రొ.కె.అంజనీ,వి. రామతులసిలను సన్మానించారు.అలాగే ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో డా.ఆదిరెడ్డిరమేష్అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. క్యాంపస్‌లో వివిధ కళాశాలలోపనిచేస్తున్న మహిళా ఉద్యోగినిలను సత్కరించారు. డీన్.డా.ఎస్. రమాశ్రీ,ఆదిత్య బిజినెస్ స్కూల్‌కు చెందిన డా.ఎన్.విశాలాక్షి,ప్రొ.కృష్ణసౌజన్యలను సత్క రించారు. అలాగే ఫార్మసీ, బిజినెస్ మేనేజ్మెంట్,ఫొరెన్సిక్ కళాశాలలోఆయాఎన్.ఎస్.ఎస్.యూనిట్ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాలను నిర్వహించారు.

## విద్యార్థినులకు చట్టాలుపై అవగహన అవసరం





కాకినాడ: విద్యార్థినులు చట్టాలుపై అవగాహన కలిగి ఉండాలనీ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ అన్నామణి పేర్కొన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్,ఐద్వా కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎం.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాలలో కళాశాల ఉమెన్ ఎం పవరు మెంట్ కన్వీనర్ ఉషారాణి అధ్యక్షతన స్వాతంత్ర్య భారతదేశంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సవాళ్ళు అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమహిళలు పుట్టినప్పుటి నుంచి చనిపోయే వరకు అనేక చట్టాలు మహిళలకు రక్షణంగా ఉన్నాయన్నారు.ఐద్వా జిల్లా కార్యదర్శి రమణి,న్యాయవాది జ్యోతి మాట్లాడుతూ 73ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో నేటికీ మహిళలుపై అనేక దాడులుజరుగుతున్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వి.గణపతిరావు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.రాజా సంయుక్తంగా మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం,మహిళా విద్యా కోసం మల్లాది.సత్యలింగ నాయికర్ కేజీ టూ పీజీ వరుకు విద్యాసంస్థలకు ఏర్పాటుకు కృషి చేశారనీ ఆ స్ఫూర్తితో విద్యార్థినులు చదువుకొని సమాజంలో మంచి విద్యార్థినులుగా ఎదగాలని కోరారు. అధ్యక్ష,కార్యదర్శిలు తారకేష్, గంగా సూరిబాబు, సహాయ కార్యదర్శి మణికంఠసాయి,నగర ఉపాధ్యాక్షులు విశ్వనాథ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

కాకినాడ: 7,2020. జిల్లాలో జెట్పీటిసి , ఎమ్.పి.టి.సి మరియు మున్సిపల్, గ్రామపంచాయితీ ఎన్నికలను సంవర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ డి.మురళీథర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నాడు కలెక్టర్ కార్యలయం నుండి మండల స్థాయి అధికారులతో కలెక్టరు స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డి.మురళీథర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఆర్ఓలు ,ఎఆర్ఓలు గా నియమింపబడినవారు ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహణతో సంవర్ధవంతంగా పని చేయాలన్నారు.

ఎన్నికల నోటిఫికేషన్ విడుదన చేసిన నాటినుండి ఎన్నికలు ప్రక్రియ ముగేసేంత వరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళీ అమలులో ఉంటుందన్నారు. ఈరోజు నుండే జిల్లాలో ఎన్నికల నియమావలి అమలులోకి వచ్చిందని , అధికారులందరూ ఎన్నికల నియమావలి సక్రమంగా అమలుచేయలన్నారు.ఈ ఎన్నికల నిర్వహణలో గ్రామ , వార్డు వాలంటరీలను ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల విధుల్లో ఉపయోగించకూడదని కలెక్టర్ అధికారులకు సూచించారు. మాస్టర్ ట్రైనర్స్ ను ఎంపిక చేసుకోవాలన్నారు.

## మహావైకుంఠనారాయణ యాగం నిర్వహణకు రూ.2,50,000/- విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వారి ఆద్వర్యంలో సత్యదేవుని సన్నిధి నందు 11.03.2020 నుండి 19.3.2020 వరకు జరగనున్న చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపాద్విభూతి మహావైకుంఠనారాయణ యాగం నిర్వహించుటకు గాను విశాఖపట్నం కు చెందిన రైన్ సిఐఐ కార్బన్ లిమిటెడ్ వారు రూ.1,00,000/- విరాళమును,హైదరాబాదు కు చెందిన వెంకట శ్రీనివాసరావు రూ.1,50,000/-విరాళమును సూపరింటెండెంట్ కృష్ణారావు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగాభట్ల.రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వైరస్‌కి ఉచిత హోమియోపతి మందుల పంపిణీ




కాకినాడ: రమణయ్య పేట గ్రీన్ ఉడ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ్, శ్రీసూర్య చంద్ర హోమియో క్లీనిక్‌ల ఆధ్వర్యంలో క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ సదనాని అధ్యక్షతన ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.చప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.డా.సలాది సూర్య కిరణ్ మాట్లాడుతూ కరోనా వైరస్ రాకుండా ముందస్తుగా మనం ఈమందులు తీసుకోవడం వల్ల వైరస్ వ్యాప్తి చెందకుండా చేయగలమని,ప్రతి ఒక్కరూ పరగడుపున ఈమందులను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంకా హరి రామ ప్రసాద్ కెంగం, చీపూరి వాసు, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



విశాఖపట్నం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు వాకర్స్ పార్కు, మురళీనగర్ ప్రాంగణంలో అత్యంత ఆనందకరమైన వాతావరణంలో మహిళలు తమ అతివల పండగ “అంతర్జాతీయ మహిళా దినోత్సవం” కార్యక్రమం ముందుగా గౌరవ అధ్యక్షురాలు వాకర్ లలితా రెడ్డి గారి గణేశ్ ప్రార్థన తో ప్రారంభించగా,నేచర్ క్యూర్ యోగ క్లినిక్ వాకర్ శ్రీలక్ష్మి గారు తమ బ ృందం తో సుమారు 50 యోగాసనాలతో “ఐ గిరి నందిని” అనే న ృత్య గీతాన్ని ప్రదర్శించి అబ్బురపరిచారు. తరువాత జోష్ కోసం జాలీ వాకర్ హిమబిందు మరియు లలిత డాన్సులతో ఆహూతులను అలరించారు. తరువాత మహిళా దినోత్సవ వేదిక నుండి అధ్యక్షురాలు వాకర్ ఇళ్లూరి ఇందిరాదేవి తమ తొలిపలుకులు తెలియచేస్తూ గడచిన 2 నెలల్లో తమ క్లబ్ పుట్టుపూర్వోత్తరాలను తెలియచేస్తూ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను తెలియచేసారు. తరువాత కార్యదర్శి వాకర్ శిరీష తన నివేదికను సభకు వినిపించి శభాష్ అనిపించారు.కోశాధికారి వాకర్ శేషమని ఆర్థిక పరిస్థితి వివరించి రెండునెలలో క్లబ్ గ్రాఫ్ ఎలా మారిందో వివరంగా తెలిపారు. తరువాత ప్రత్యేక అతిథిగా విచ్చేసిన శ్రమశక్తి అవార్డు గ్రహీత శ్రీమతి డి.షలీల్ గారు తమ ఉత్తేజ పూరిత ప్రసంగం చేసి సభికుల్లో ఉత్తేజాన్ని నింపారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత, జిల్లా 101 గవర్నర్ వాకర్ పిల్లా అర్జునుడు ప్రసంగిస్తూ మహిళా శక్తి ఏంటి,వారు తలచుకుంటే ఎలా సాధిస్తారో నిరూపించారు అని ప్రశంసించారు. ముఖ్య అతిథి,వాకర్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ వాకర్ ఎం.ప్రభావతి గారు ప్రసంగిస్తూ క్లబ్ నాడు-నేడు విషయాలను తెలియచేస్తూ ఇది మరింత పురోభివ ృద్ధి చెందాలని, ఇంకా భవిష్యత్తులో మంచి మంచి సేవాకార్యక్రమాలు చేయాలని అభిలషించారు.తనవంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తామని తెలిపారు. అడిషనల్ సెక్రటరీ జనరల్ వాకర్ సత్యనాథం గారు ప్రసంగిస్తూ క్లబ్ అభివ ృద్ధి కోసం సభ్యులు క ృషి ని కొనియాడారు. డిప్యూటీ గవర్నర్ వాకర్ ప్రమీల తమ ప్రసంగంలో వాకర్ ఉద్యమం ఎలా ఉంటుందో సభ్యులకు తెలియచేస్తూ, అందులో గల కష్ట నష్టాలను తెలియచేస్తూ ఇది మరింత బలాన్ని పెంచుకోవడానికి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఎలెక్ట్ గవర్నర్ వాకర్ లక్ష్మి రెడ్డి ఈ క్లబ్ అభివ ృద్ధి చెందాలని ఆకాక్షించారు. వ్యాఖ్యత గా వ్యవహరించిన గౌరవ అధ్యక్షులు వాకర్ లలితా రెడ్డి మహిళా దినోత్సవం ప్రత్యేకతను వివరిస్తూ ప్రసంగించారు. మురళినగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సనపల వరప్రసాద్ ప్రసంగిస్తూ మహిళా క్లబ్బుల ఆవశ్యకతను వివరిస్తూ క్లబ్బుల మధ్య స్నేహ పూర్వక పోటీ ఉండాల్సిందే అని చెప్తూ క్లబ్ అభివ ృద్ధికి తమ వంతు గా 5 వేల రూపాయల విరాళం ప్రకటిస్తూ మహిళ క్లబ్బుల పట్ల తమ అభిమానాన్ని చూపారు. తరువాత జిల్లా 101 సమన్వయకర్త వాకర్ మాధవి ప్రసంగంలో48 రోడ్డు మా వనితా వాకర్స్ క్లబ్,కి మహిళ వాకర్స్ క్లబ్,అలాగే మురళి నగర్,మాధవధార ప్రాంతాలను కలిపే ఈరోడ్డు ఒక దండకు దారం వంటిదని, ఈ రెండు క్లబ్బులు ఒకే రోడ్డు లో ఉండడం ఈరెండు ప్రాంతాల్లో ఉన్న మహిళల అద ృష్టం అని సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అలాగే జిల్లా 101 ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఆతిధ్యక్లబ్ గా ఏ మహిళా క్లబ్ చేయని సాహస ప్రయత్నం మే ఈ నెలాఖరులోగా జరుగబోయే రెండవ క్యాబినెట్ సమావేశం గవర్నర్ గారి అనుమతి తో జరుగుతుంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు త్వరలో మీకు తెలియచేస్తాం. దీనికి అనుమతి నిచ్చిన జిల్లా 101 క్యాబినెట్ కమిటీ మా కృతజ్ఞతలు తెలియచేస్తూ ఇంతటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు సభ్యుల సహాయ సహకారాలు కోరుతున్నాం. ఆద్యంతం లక్కీ విన్నర్స్, పవర్ వాక్,మిల్లెట్ మహిళ విజేతలకు బహుమతులు అనుస్ సారీస్,పీఎం.జె .జ్యుయాలరిస్, లీలానాయుడు, లక్ష్మి సారీస్,విజయాసారీస్,రోష్ని గిఫ్ట్స్, శేషుమని, అందచేశారు.

కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న 5 మహిళా క్లబ్ మహిళా సభ్యులుకు కృతజ్ఞతలు తెలియచేశారు. చివరగా లలితా రెడ్డి వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది. ఇంతటి విజయానికి కారణమైన ప్రతి సభ్యునికి క ృతజ్ఞతలు తెలియజేశారు.

# పేద ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలు చేరాలి

- ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలపై దృష్టి సారించండి
- గ్రేటర్ ఎన్నికల్లో ఉత్తర నుండి 17 స్థానాలూ కైవశం చేసుకుందాం
- సమన్వయంతో పని చేయండి .. విజయాన్ని సాధించండి ..
- వైఎస్ఆర్ సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు



కంచరపాలెం : ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలు అందే విధంగా దిగువస్థాయి సిబ్బంది, గ్రామ వాలంటీర్లు కృషి చేయాలని వైసీపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 32వ వార్డు పరిధి షాదీఖాన కళ్యాణ మండపంలో శనివారం ఉదయం జీవీఎంసీ జోన్-2, 4 వాలంటరీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కె.కె. రాజు మాట్లడుతూ ప్రస్తుత ప్రభుత్వం పేద ప్రజల శ్రేయస్సు కోరుకుంటూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని ప్రవేశ పెట్టిన ప్రతి పథకాలు ప్రజల ముంగిటకు చేరవేయాల్సిన బాధ్యత గ్రామ వాలంటీర్లదేనని స్పష్టం చేశారు. గ్రామ వాలంటరీలు, సచివాలయం సిబ్బంది ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. రానున్న గ్రేటర్ ఎన్నికల్లో ఉత్తర నియోజకవర్గంలోని 17 వార్డులకు గాను 17 వార్డులూ కైవశం చేసుకోవాలని, నాయకులు విభేదాలను విడనాడి సమన్వయంగా పని చేసి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్ ఎస్సి సెల్ అధ్యక్షుడు రొయ్యి వెంకట రమణ, 32వ వైసీపి వార్డు అధ్యక్షుడు కే.వి బాబా, 40వ వార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి, వార్డు మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీను, 31వ వార్డు అధ్యకుడు షేక్ జుబేర్, షేక్ బాబ్జి, సేనాపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల ప్రకటించిన విశాఖ మార్కెట్ కమిటీలో ఉత్తర నియోజకవర్గం నుంచి చోటు దక్కించుకున్న విత్తనాల శివ గణేష్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం విదితమే. ఈ విషయాన్ని పురస్కరించుకుని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజును సీతమ్మధారలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ విత్తనాల శివగణేష్

# వైసిపి ప్రభుత్వ హయంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- నగరంలో 172 పార్కులు అభివృద్ధి చేశాం
- మూడు రాజధానుల విషయంలో చంద్రబాబు బుద్ధి మారాలని ఆకాంక్షిస్తున్నాం
- పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అవంతి శ్రీనివాస రావు





కంచరపాలెం: వైసిపి ప్రభుత్వ హయంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పర్యాటక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 42వ వార్డు మర్రిపాలెం ఉడా కోలని జోన్ 4 పరిధి నూతన పార్కు అభివృద్ధి పనులకు గాను శనివారం రూ 42 లక్షల వ్యయంతో జీవీఎంసీ మరియు కాలనీ వాసుల సంయుక్త ఆధ్వర్యములో పి పి పి మోడ్ లో, నూతన పార్కు నిర్మాణ పనులకు సంబందించి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం ఉదయం శంకుస్థాపన చేసారు .

ఈమేరకు జీవీఎంసీ నిధులు రూ. 26 లక్షలు, కాలనీ నిధులు రూ. 16 లక్షలు వ్యయముతో పార్కు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని జోన్ 4 జోనల్ కమిషనర్ సింహాచలం తెలియజేసారు. ఆగస్ట్ నెలలోపు పార్కను వినియోగంలోకి తీసుకు రావాలని గుత్తేదారునికి మంత్రి అవంతి శ్రీనివాసరావు సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మూడు రాజధానులు ఆలోచన చేశారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బాటలో చంద్రబాబు కూడా రావాలని, ఆయన బుద్ధి మారాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు జీవీఎంసీ ఆధ్వర్యములో నగరంలో 172 పార్కులు అభివృద్ధి చేశామన్నారు . వార్డులో చాల చోట్ల అభివృద్ధి పనులకు ప్రభుత్వం సుమారుగా 190.37 లక్షల నిదులు మంజూరు చేసిందని వార్డు ప్రజల తరపున మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నేతృత్వంలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును, వైసీపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్‌ని ఘనంగా దుశ్శాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రములో జీవీఎంసీ హార్టీ కల్చలర్ దామోదర్, కాలనీ అధ్యక్షుడు మందలపు వాసుదేవరావు చౌదరి, ప్రధాన కార్యదర్శి సురేష్, సభ్యులు కనకరాజు, రంగారావు రాజు, వార్డు వైసీపీ అధ్యక్షుడు జియ్యాని శ్రీధర్, బాకీ శ్యాం కుమార్ రెడ్డి, నమ్మి అప్పలరాజు, వెదుళ్ల శ్రీను ఎం. సూర్యనారాయణ, జోష్నా, సఖి అధిక సంఖ్యలో స్థానికులు, మహిళలు పాల్గొన్నారు.

# శారదాపీఠ సందర్శన మహాపుణ్యప్రదం

## ఆధ్యాత్మిక సంశయం తొలగింది .. రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖా మంత్రి వెల్లంపలి శ్రీనివాస్ రావు



పెందుర్తి: శనివారం రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖా మంత్రి వెల్లంపలి శ్రీనివాస్ రావు విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివార్లను కలిసి ఆశీస్సులు గైకొన్నారు. ముందు పీఠప్రాంగణంలోగల శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి, శ్రీ దాసాంజనేయ స్వామి వారికి, శ్రీ వల్లీ దేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, శ్రీ మేధా దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజ్య స్వామివారితో మరియు ఉత్తరాపీఠాధిపతులతో ఏకాంతంగా ఆధ్యాత్మిక విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా దేవదాయ ధర్మదాయ శాఖలో చేస్తున్న మార్పులను మరియు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల విషయాలను శ్రీచరణుల వారికి తెలియజేసారు.

# విటారా బ్రెజాలో పెట్రోల్ వేరియంట్ ఆవిష్కరణ




విశాఖ సిటీ : మారుతీ సుజుకి, పాపులర్ ఎస్ యువి మోడల్ విటారా బ్రెజాలో పెట్రోల్ వేరియంట్‌ను శనివారం వరుణ్ మారుతి షోరూంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డి.జి.ఎం. సత్యనారాయణ ప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి, సరికొత్త విటారా బజాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరుణ్ మారుతి జనరల్ మేనేజర్ అబ్బాస్ మాట్లాడుతూ, ఈ ఎస్ యూవి ధరలు రూ.7.34 లక్షల నుంచి రూ. 11.91 లక్షల రేంజ్ (ఎక్స్ షోరూం ధరలు)లో ఉన్నాయని, బిఎస్ 6 పెట్రోల్ విటారా బ్రెజాను 1.5 లీటర్ కె-సీరీస్ ఇంజన్‌తో రూపొందించామని, పెట్రోల్ వేరియంట్లో 5 గేర్లు (మాన్యువల్) వెర్షన్‌తో పాటు ఎవంటి (ఆటోమేటిక్ ట్రాన్షిషన్)ను కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మారుతి సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

**రామ మందిర నిర్మాణానికి రూ.1కోటి విరాళం**

లక్నో : అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే రూ.కోటి విరాళం ప్రకటించారు. అనంతరం ఉద్ధవ్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.






# ఎన్నికల నియమావళి అమలు షురూ

## రాజకీయ పార్టీలు గమనించాలి .. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ వెల్లడి



విశాఖ సిటీ: రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ వెల్లడించారు. నేటి నుండి ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించి విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలనని ఆయన తెలిపారు. ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి ప్రణాళికలతో సిద్దంగా ఉన్నామన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల, డివిజన్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలు ఎన్నికల నియావళికి లోబడి ఉండాల పేర్కొన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులను ఇప్పటికే నియమించడమైనదని, సహాయ ఎన్నికల అధికారులు ఆయా మండలాల్లో తహసిల్దార్లు ఉంటారని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసిలకు ఈ 9వ తేది నుండి 11వ తేది వరకు నామినేషన్లు తీసుకోబడుతుందని, ఈ నెల 12వ తేదీన నామినేషన్లు పరిశీలన ఉంటుందన్నారు. 14వ తేదిన సాయంత్రం నామినేషన్ల ఉప సంహరణ, పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా పెడతామన్నారు. పోలింగ్ 21వ తేదీన ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు ఈ నెల 24వ తేదీన ఉదయం 8 గంటల నుండి ఉంటుందని పేర్కొన్నారు జిల్లాలో పురుషుల ఓటర్లు 8,76,061 మంది ఉండగా మహిళలు 9,08,546 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. బ్యాలెట్ బాక్సు జిల్లాలో 4566 అవసరం ఉండగా, జిల్లాలో8122 బాక్సు ఉన్నట్లు ఆయన వివరించారు. పోలింగ్ లో రెండు బాక్స్ లు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో 2077 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఎన్నికల విధులకు 14,955 మంది ఉద్యోగుల అవసరం ఉందన్నారు. 349 పోలింగ్ సేషన్లు సమస్యాత్మకమైనవిగా గుర్తించామని, జిల్లా ఎస్పి ఈ విషయంపై చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్ఓలకు ఒక విడత శిక్షణ తరగతులు నిర్వహించినట్లు చెప్పారు. పిఓలు, ఎపిఓలకు ఆర్.ఓ.లు శిక్షణ ఇస్తారని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ ఉంటుందని, సిగ్నల్స్ లేని ప్రాంతాల్లో వీడియో గ్రఫీ ఉంటుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి, జడ్పి సిఇఓ నాగార్జున సాగర్ పాల్గొన్నారు.

## ఏపీలో టెన్త్ పరీక్షల కొత్త షెడ్యూల్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 23వ తేదీ నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకు జరగాల్సిన పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌లో మార్పు చోటు చేసుకుంది. ప్రభుత్వం శనివారం కొత్త షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 31 నుంచి ఏప్రిల్ 17 వరకూ టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

**కొత్త షెడ్యూల్**

మార్చి 31-ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1
ఏప్రిల్ 1-ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2
ఏప్రిల్ 3- సెకండ్ లాంగ్వేజ్ పేపర్
ఏప్రిల్ 4- ఇంగ్లీష్ పేపర్-1
ఏప్రిల్ 6-ఇంగ్లీష్ పేపర్-2, ఏప్రిల్ 7-మ్యాథమేటిక్స్ పేపర్-1, ఏప్రిల్ 8-మ్యాథమేటిక్స్ పేపర్-2
ఏప్రిల్ 9-జనరల్ సైన్స్ పేపర్-1, ఏప్రిల్ 11-జనరల్ సైన్స్ పేపర్-2, ఏప్రిల్ 13-సోషల్ స్టడీస్ పేపర్-1
ఏప్రిల్ 15- సోషల్ స్టడీస్ పేపర్-2
ఏప్రిల్ 16- ఓఎస్ఎస్సీ మెయిల్ లాంగ్వేజ్ పేపర్-2
ఏప్రిల్ 17 ఎస్ఎస్‌సీ ఒకేషనల్ కోర్స్ థియరీ



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com